REGD. NO. A. 18 | విడి ప్రతి 0-20 న. పై | శుక్రవారం 31-3-61

జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 33 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి * సంచిక 13

నెల్లూరులో పోలియోవ్యాధి: 5 క్రొత్త కేసులు: అంటువ్యాధిగాలేదని డాక్టర్ల అభిప్రాయం

గతవారం ప్రకటింపబడిన అయిదు కేసులుగాక యీ వారంగూడ మరొక అయిదు పోలియోకేసులకు సంబంధించిన పిల్లలు నెల్లూరు పెద్దాస్పత్రిలో చేర్చబడి చికిత్స పొందుతున్నారు. వీరు పిల్లల వార్డునుంచి వేరుజేయబడి, అంటువ్యాధులవార్డులో చేర్చబడ్డారు. పెద్దాస్పత్రిలోని పిల్లల వ్యాధుల స్పెషలిస్టు డాక్టరు కె. వి. కామేశ్వరరావుగారు వీరి చికిత్స నిమిత్తం నియమింపబడ్డారు. ఈ వారం క్రొత్తకేసులేవీ ప్రైవేట్ డాక్టర్లవద్దకు వచ్చినట్లులేదు. మందు సరఫరాకు పైకి వ్రాసినట్లు డి. యం. ఓ. గారు తెల్పుతున్నారు.

ఇది యీ జిల్లాలో అంటువ్యాధిగా లేదని, ప్రజలు భయపడవలసిన అవసరం లేదని టవునులోని డాక్టర్లు చెప్తున్నారు.

పేర్లలోగాదు, పేర్లుయిచ్చే హక్కులోనే పేచీ

ఏ.సి.,జె.వి.ఖాయం:తిమ్మారెడ్డా?చల్లపల్లా?అనేది వివాదాంశం

—:x:—

దొరా? బసిరెడ్డా? - మంత్రివర్గీయులలోనే అభిప్రాయభేదాలు

—★—

రెండు నిండురాత్రుల చర్చలు: నేడే పరిష్కారం

(మా హైదరాబాదు ప్రత్యేక ప్రతినిధి)

ఆంధ్రకాంగ్రెస్ నాయకులలోని విభేదాల పరిష్కారానికి కేంద్ర ఉపమంత్రి శ్రీ యం. వి. కృష్ణప్ప, శ్రీ శ్రీరామరెడ్డి చేస్తున్న కృషి విఫలం కాలేదు; సఫలమగుటకే ఎక్కువ అవకాశాలు కన్పిస్తున్నవి.

మంత్రి వర్గీయులు—ఫ్రంటునాయకులమధ్య వివాదకరంగా వున్న సమస్యలలో ప్రధానమైనది శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచించే వ్యక్తులెవరు అనేది గాకుండ, మంత్రులుగా నియమించే హక్కు ఎవరిది అన్నదే ముఖ్యమట. ఆ విషయాన్ని మార్చి 29, 30 తేదీలలో తీవ్రచర్చలతో దీర్ఘరాత్రులను యిరువర్గాల ప్రతినిధులు గడిపారు. ఈ చర్చలలో మంత్రివర్గీయుల ప్రతినిధులుగా శ్రీయుతులు సంజీవయ్య, సత్యనారాయణరాజు—ఫ్రంటు ప్రతినిధులుగా బ్రహ్మానందరెడ్డి, ఏ. సి. సుబ్బారెడ్డి గారలు పాల్గొన్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పల్లంరాజు పాల్గొనలేదు. కృష్ణప్ప—శ్రీరామరెడ్డిగారలుగూడా వారి చర్చలలో పాల్గొనలేదుగాని, అవసరమైనపుడు అందుబాటులో వుండుటకు చర్చలుజరిగిన 'గ్రీన్ ల్యాండ్సు' లోనే రెండురాత్రులు గడిపారు. ముఖ్యమంత్రి పట్టుదలచూపేహక్కు విషయంలోగూడా సామరస్యం సాధ్యమని శ్రీ కృష్ణప్ప ఆశాభావం వెలిబుచ్చారు.

యూనిటీఫ్రంటు మంత్రులుగా శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, జె. వి. నరసింగరావుగారల పేర్లు ఖాయమైపోయినవని, ఈ రెండు పేర్లకు ముఖ్యమంత్రి—అల్లూరిల ఆమోదంగూడా వుంటుందని; వివాదకరంగా, అపరిష్కృతంగావుండేది మూడవపేరు విషయంలోనేనని తెలుస్తున్నది. ఫ్రంటువారి మూడవ అభ్యర్థి శ్రీ తిమ్మారెడ్డా లేక శ్రీ చల్లపల్లా? అనేది తేలవలసివున్నది. శ్రీ తిమ్మారెడ్డి పేరుకు మంత్రివర్గ నాయకులు సుముఖులుగారు; కాంగ్రెస్ అధ్యక్షుడేగాకుండా, ఫ్రంటు నాయకులుసైతం శ్రీ తిమ్మారెడ్డి విషయంలో పట్టుదల కలిగివున్నారని తెలుస్తున్నది.

మంత్రివర్గీయుల ప్రతినిధికి సంబంధించి కూడా ఆ వర్గంలోని ప్రముఖులలోనే అభిప్రాయభేదములు కలిగినవంటున్నారు. పార్టీ ఒప్పందం ప్రకారం శ్రీ పల్లంరాజుగారి ప్రతినిధి అస్థానానికి నియమింపబడవలసివుంది. పల్లంరాజుగారి అభ్యర్థి శ్రీ కొర్పోలు లక్ష్మీనరసింహాదొర అనేది అందరికి తెలిసినవిషయమే. దొర అభ్యర్థిత్వానికి అల్లూరి సుముఖుడు కాడని, ముఖ్యమంత్రి—అల్లూరి ఆ స్థానాన్ని శ్రీ బసిరెడ్డికి యివ్వదలచుకున్నారని, ఆ కారణంగా పల్లంరాజుగారు తన మంత్రివర్గ మిత్రుల పై కినుకవహించి, గత రెండురోజుల సమాలోచనలలో పాల్గొనలేదని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు. అనారోగ్య కారణమే వారు పాల్గొనకుండుటకు కారణమని అధికారవర్గంవారు చెప్తున్నారు. 29 తేది సమావేశానికిముందు శ్రీ పల్లంరాజుగారికి జబ్బుచేసి పడిపోయింది యదార్థమే అయినా, ప్రబలమైన కారణం రాజకీయమే నంటున్నారు.

బ్రహ్మానందరెడ్డి మూడుపేర్లు సూచిస్తే అందులో తనకు అంగీకారమైన వారిని తీసుకుంటాననీ, తక్కిన వాటికి ఫ్రంటు నాయకుడు మరొక మూడు పేర్ల జాబితాను యివ్వవచ్చునని, యీ విధంగా మూడింటేకొక్క— బ్రహ్మానందరెడ్డికి, నిర్ణయించుకునే అధికారం తనకుండాలనేది ముఖ్యమంత్రివాదం. ఈ వార్తలు ఫోను చేస్తున్న సమయంలోగూడా (30 తేది రాత్రి 11 గం.) గ్రీన్‌ల్యాండ్సులో వుభయవర్గాలమధ్య మంతనాలు సాగుతున్నవి. కృష్ణప్ప తన ప్రయాణాన్ని మరొక రోజు వాయిదా వేసుకున్నాడు. ప్రమాణ స్వీకారం చేయించి పోగలనని ఆశాభావంలో వున్నారు.

——

ఇండ్లపన్ను పెంపకం

—o—

నెల్లూరులో తీవ్ర అలజడి: గూడూరులో హర్తాళ్!

నెల్లూరులో అయిదు సంవత్సరాల తర్వాత యిటీవల జరిగిన ఇండ్లపన్ను సవరణవల్ల, పన్నులు విపరీతంగా పెంచబడి ప్రజలలో తీవ్ర అలజడిని కలిగించినది. మునిసిపల్ కౌన్సిల్ గూడా ఈ పెంపుదలను వ్యతిరేకిస్తూ 1959 ఆగస్టులో సామర్లకోట పంచాయితీకి సంబంధించి యిచ్చిన తీర్పుకు లోబడి, యీ సవరణలు జరుగవలసినట్లు పునర్విచారణ చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించబోతున్నది. గూడూరు కౌన్సిల్ గూడా పన్నుల పెంపకాన్ని నిరసిస్తూ ఏకగ్రీవంగా

—తరువ 7-వ పేజీలో.

1-4-61 తేది నుండి "నిర్మల"

కాఫీపొడి - కాఫీగింజలు

తూకముల మార్పు

రేట్ల వివరం :		రూ. న.పై.
స్పెషల్ కాఫీపొడి	400 గ్రాము్లు	3—25
ప్లాంటేషన్ కాఫీపొడి "A"	400 గ్రాము్లు	3—00
హొటలు కాఫీపొడి	400 గ్రాము్లు	2—75

ప్యాకింగు 4 సైజులలో దొరుకును.

400 గ్రాము్లు, 200 గ్రాము్లు, 100 గ్రాము్లు, 50 గ్రాము్లు

— కాఫీగింజలు —

నీలగిరి గుండు కాఫీగింజలు	1 కిలో	5—40
,, "A" బద్ద ,,	1 కిలో	5—10
రోబస్టా గుండు కాఫీగింజలు	1 కిలో	3—90

పై ధరలపైన సేల్సుటాక్సు వేయబడదు

వ్యాపారస్తులకు మంచి కమీషన్ యివ్వబడును

గ్రాము్లు : నిర్మల ఫోన్ : 230

నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు—నెల్లూరు

జమీన్‌రైతు

శ్రీ ప్లవ, చైత్ర శుద్ధ చతుర్దశి
31-3-1961 - శుక్రవారం

పన్నుల పెంపకం

ఈ సంవత్సరం ఆంధ్రదేశంలోని వివిధ మునిసిపాలిటీలలో సవరించబడిన ఇంటి పన్నులు తీవ్ర అలజడిని, ఆందోళనను కలిగించినవి.

తిరుపతి మునిసిపల్‌కౌన్సిల్ సవరించబడిన పన్నులను వ్యతిరేకిస్తూ తీర్మానించింది. బాపట్ల రేట్ పేయర్ల సమావేశం ఇలాంటి నైఖరినే ప్రదర్శించినది.

నెల్లూరుజిల్లా గూడూరు మునిసిపాలిటీలో పెంచబడిన పన్నులకు నిరసనగా 29 తేది టవునులో హర్తాళ్ జరిగి, ఈ సందర్భములో ఏర్పరచబడిన పౌరసభలో అవసరమైతే కౌన్సిల్ రాజీనామా యిచ్చుటకు గూడా సిద్ధపడవలెనని, పాతపన్నులను మాత్రం వసూలుచేయవలెనని కోరబడింది.

గూడూరులో పూరిపాకలుగూడా పన్నుల పెంపకంనుండి మినహాయింపబడలేదని, కొన్ని సందర్భాలలో యీ పెంపకం ఐదురెట్లకుమించిగూడా జరిగిందనితెలుస్తున్నది.

నెల్లూరులోగూడా యీపెంపకం అత్యంత అధికంగా, వివక్షణారహితంగా జరిగింది. 46 రూపాయలున్న పన్ను రూ. 292 లకు పెంచబడింది. కొన్ని సందర్భాలలో యీ పెంపకం పదిరెట్లుగూడా వున్నట్లు చెప్తున్నారు. అంతేగాక మరొక విపరీతమైన విషయం—యిదివరకు పన్నులేని ఒక పూరింటికి క్రొత్తగా రూ. 27-38 లు విధించబడింది. ఈ పన్నుల పెంపకం టవునులో తీవ్ర అలజడిని కల్గించింది. ప్రతిఒక్కరు దీనిని నిరసిస్తున్నారు; వ్యతిరేకిస్తున్నారు.

నెల్లూరు కౌన్సిల్‌లోని అధికారపార్టీగూడా యీ పన్నుల పెంపకాన్ని వ్యతిరేకిస్తూ, యిది చెల్లదని, ఆ విధంగా యిదివరలో ఒక సందర్భంలో హైకోర్టు తీర్పు యిచ్చివున్నదని వుదహరిస్తూ, ఈరోజు (31తేది) జరుగు కౌన్సిల్‌సమావేశంలో చర్చించుటకు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించి వున్నారు. ఈ తీర్మానంకౌన్సిల్ ఏకగ్రీవామోదాన్ని పొందగలదనుటకు సందేహంలేదు.

పన్నులను పెంచవచ్చు. కాని దానికి ఒకపరిమితి వుండాలె. క్రొత్తనిర్మాణాలు లేకుండ, అభివృద్ధి లేకుండ, అద్దెకిచ్చుకోకుండవున్న ఇండ్లకుగూడా విపరీతంగా పెంచడం అన్యాయం. పూరికొంపలు, అందులో ప్రభుత్వ స్థలంలోనో వేసుకున్న యిండ్లు కూడా వీరి దృష్టినుండి తప్పుకపోవడం విచారకరం. ఈ పెంపకం విచక్షణారహితంగా జరిగినందువల్లనే, ప్రజావ్యతిరేకత మిన్నుముట్టుతున్నది.

వివిధ మునిసిపాలిటీలు, ప్రభుత్వముగూడా యీ ప్రజాందోళనను, వ్యతిరేకతను గమనించి, పెంచబడిన పన్నులను వెంటనే వసూలుచేయకుండా, అవి క్రమబద్ధంగా, న్యాయంగా, ధర్మంగా సవరింపబడుటకు వుత్తరువుచేయడంఅవసరం. అట్లుగాకుండ నిర్బంధ వసూళ్లకు పూనుకుంటే కోర్టు వ్యాజ్యాలు, ప్రజాందోళనలతో పట్టణాలలో అశాంతి ప్రబలగలదు.

వార్తలు - వ్యాఖ్యలు

నెహ్రూ తర్వాత ఎవరు? అనే ప్రశ్న పలుసార్లు వుదయించిందిగాని, దానికి సరైన సమాధానంమాత్రం ఒక్కసారీ రాలేదు. గాంధీతర్వాత దేశానికి నాయకుడెవరు అనే ప్రశ్న కలుగలేదు. తన ప్రభావం దేశంమీద ప్రబలంగావున్నప్పుడే, గాంధీజీ తన తర్వాత నాయకుల్ని నిర్ణయించారు; ప్రకటించారు. అందువల్ల వారి తదనంతరం—వారు నిర్ణయించిన నాయకునితో సరితూగగలిగినవారు, వారి నాయకత్వాన్ని సవాల్ చేయగలిగినవారు వున్నా—అది ఒక సమస్య కాలేదు; దేశానికి శ్రీ నెహ్రూ సహజ నాయకులైనారు. అట్లనే వారి తర్వాతకూడా, తనంతటి నాయకుల్ని సృష్టించవలసిన బాధ్యత శ్రీ నెహ్రూమీద వున్నది. కాని, ఎందువల్లనో, వారు దానిని గూర్చి ఆలోచించుటలేదు.

ఈ లోటు శ్రీ నెహ్రూ వుండగనే కనబడుతున్నది. శ్రీ పంత్ అనంతరం వారిస్థానాన్ని భర్తీచేయుటకు నాయకుడు దొరుకుటలేదు. పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఉపనాయకత్వానికి తగిన అభ్యర్థిలేని కొరత ఏర్పడింది. మంత్రివర్గంలో నెహ్రూ తర్వాత స్థానం ఎవరిది అనే ప్రశ్నకు సమాధానం లేదు. కడకు ప్రస్తుతం ఉపనాయకుడు లేకుండానే జరుపుకోవాలనే ఆలోచనకూడా కలుగుతున్నట్లు వార్తలనుబట్టి తెలుస్తున్నది.

శ్రీ నెహ్రూ వున్నంతవరకు లోటులేకుండ జరిగిపోవచ్చు. కాని వారి తదనంతరం అది క్లిష్టసమస్యగా పరిణమించి, దేశ పురోభివృద్ధికి అవరోధహేతువు కాగలదు. దేశాభ్యుదయానికి సుదృఢమైన పునాదులు నిర్మిస్తున్న శ్రీ నెహ్రూ, ఆ సౌధ నిర్మాణాన్ని తన వూహలకు, ఆలోచనలకు అనుగుణంగా పరిపూర్తిచేసి, తీర్చిదిద్దగలిగిన దక్షుని నిర్ణయించడం ధర్మం. అలా చేయలేనప్పుడు వారు తన బాధ్యతను తొలగద్రోసుకోవడమేగాక, దేశానికి తీరని అపకారం చేసినవారౌతారు కూడా. శ్రీ నెహ్రూ అకస్మాత్తుగా వదలిపోయే యీ సమస్యనుండి బయటబడుటకు దేశం ఎంతో బాధను, త్యాగాన్ని కఠినంగా ఓర్చవలసివుంటుంది.

* * *

ఒరిస్సా ముఖ్యమంత్రిత్వం రాహుగ్రస్తమైనదా అనిపిస్తున్నది.

ఒరిస్సా మొదటి ముఖ్యమంత్రి శ్రీ విశ్వనాథదాస్ రాష్ట్ర రాజకీయాలలో లేకుండా పోయారు. స్వాతంత్ర్యానంతర ముఖ్యమంత్రులలో శ్రీ నవకృష్ణచౌదరి పార్టీ రాజకీయాలను వదలి సర్వోదయాన్ని చేపట్టారు. ఇప్పుడు రెండుసార్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిత్వాన్ని, ఒకసారి కేంద్రమంత్రిత్వాన్ని, గవర్నరుగిరిని నిర్వహించడమేగాక, అఖిల భారత కాంగ్రెస్ కార్యవర్గ ప్రముఖుడుగా ఎంతోకాలంనుండి వుంటున్న శ్రీ హరేకృష్ణ మెహతాబ్ అసలు రాజకీయాత్ర సన్యాసం చేయ సంకల్పించారు.

తమకు వ్యతిరేక ఫలితాలు సంభవించినప్పుడు రాజకీయాల నుండి విరమించ నిర్ణయించుకోవడం రాజకీయవాదుల సహజలక్షణమే అయినా; ఒరిస్సాలో యిది అతి రాజకీయ వ్యక్తిత్వంగా అగుపడుచున్నది. ఒరిస్సా రాష్ట్రకాంగ్రెస్, మెహతాబ్ వ్యతిరేక నాయకత్వం చేతిలోవున్నది. అంతకుముందు కాపర సభ కాంగ్రెస్ పార్టీలోగూడా వారి పలుకుబడి క్షీణించింది. మిశ్రిత ప్రభుత్వ కాలసాగింపుకు వారు సముఖులైనా, మాటసాగలేదు. కేంద్రంలో ప్రాపులేదు. నాయకత్వం వహించిచోట అనుచరుడుగా చలామణీకావడం యిష్టంలేనివారికి అజ్ఞాతవాసమే శరణ్యం. రాజకీయాలలో వెలుగునీడలు సహజం. క్రొత్తకు స్థానమిచ్చుటకు పాత పైదొలగవలసి రావడంగూడా అసహజంగాదు.

* * *

బంజరు భూముల పంపకం, రావణాసురుని కాష్టంవలె ఆంధ్రలో శాశ్వతంగా కాలుతున్న ఒక సమస్య. దీని విషయంలో ఒక మంత్రాంగం జూపే చిత్తశుద్ధి, మరొక మంత్రివర్గం చూపడం లేదు. ఒక ముఖ్యమంత్రి చూపే శ్రద్ధ, మరొక ముఖ్యమంత్రి ప్రదర్శించడంలేదు. తీరా ప్రత్యేకసిబ్బంది నియమితమై పంపక కార్యక్రమాని కుపక్రమించే టప్పటికే, ఆ ప్రాజెక్టని యీ ప్రాజెక్టని ఏదో ఒక ఆటంకంతో అది నిల్చిపోవడం జరుగుతున్నది.

ఈదఫా ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారి మాటలను విన్నా, ఉపముఖ్యమంత్రిగారి ఉద్ఘాటనలను పరిశీలించినా, శాసనసభ్యుల పట్టుదలను పరికించినా, యీ సమస్య అమితుమీ తేలిపోయేటట్లే కనబడుతుంది. ప్రత్యేక సిబ్బంది నియామకం జరిగింది. పనిసాగుతున్నది.

పంపకానికి అర్హమైన బంజర్లు—నాగార్జున సాగరం వగైరా ప్రాజెక్టులమూలంగా—నీటి వసతిలేని మెట్టప్రాంతాల్లో తక్కువేవు. భూమి కావాలనేవారిసంఖ్య మెట్ట ప్రాంతాలలో కంటే, నీటివసతిగల డెల్టా ప్రాంతంలో ఎక్కువ. మాగాణిప్రాంతంలో ఖాళీగావున్న ప్రదేశాలు—చెరువులు, కుంటలు, డొంకపోరంబోకులు వగైరాలన్నీ—ముందే ఆక్రమించబడి, సాగుచేయబడుతున్నవి. బంజర్లంటే యీ ప్రాంతాలలోని పేదలు యీ భూములనే భావిస్తారు. తాముచేసుకునేభూములే పట్టాలివ్వబడుతవని ఆశిస్తారు. ప్రస్తుత బంజరు పంపక కార్యక్రమంలో యిలాంటి భూములు చేరవు కాబట్టి, భూములులేక పేదలు తీరని ఆశాభంగానికి లోనవుతారు. ఈవిధంగా యీ బంజరుభూముల పంపక కార్యక్రమం కూడా పేదవారి 'భూదాహాన్ని' తీర్చలేదు.

ప్రభుత్వ బంజరు పంపక కార్యక్రమం యిప్పటివరకు సత్ఫలితాలకంటే దుష్ఫలితాలనే అధికంగా కల్గించేదేమో ననిపిస్తున్నది. ప్రభుత్వం పంచిన భూములకంటే, పేదవారు ఆక్రమించుకున్న భూములే యెక్కువగా వుంటవి. ఈ ఆక్రమించుకున్న భూములవల్ల గ్రామాలలో నిత్యం తగాదాలు, ఘర్షణలే గాని, శాంతిలేదు; ఆక్రమించుకున్న దానికి ఫలితంలేదు. చెరువుశిఖం భూములు ఆక్రమించుకోగూడదని ప్రభుత్వ వుత్తరువు. కాని ఆక్రమణలకు గురికాకుండ ఒక్క చెరువూలేదు. నీటిముంపువల్ల చెరువులో ఆక్రమించుకున్న పేదవారిభూములు పండవు; చెరువులో తగినంతనీరు నిల్వవుండనందువల్ల రైతులకు నష్టం. ఈవిధంగా ప్రతిచెరువు రైతు—కూలీల కదనరంగంగా తయారైనది. గ్రామకంఠాలు గాని, సాముదాయక భూములుగాని లేవు. దొడ్డి పెట్టుకోదలచుకున్నా, లేక ఒక కట్టెను పట్టి పోయదలచుకున్నా చోటులేదు. ఈ విధంగా బంజర్ల పంపక వివాదం, చట్టధిక్కారానికి, ప్రజల అశాంతికి చక్కగా పుటకరించింది. పేదలకు యివ్వదలచుకుంటే చెరువులను రద్దుచేసి వారికి పంపకం చేయుడమో; చెరువులను నిలుపదలచుకుంటే, ఆ వుత్తరువును కఠినంగా అమలుజరిపి, ఆక్రమణదార్లకు ప్రత్యామ్నాయవసతి చూపడమో జరగకుంటే ప్రభుత్వప్రతిష్ఠ మంటగలుస్తుంది. ప్రతిష్ఠలేని ప్రభుత్వం చక్కని పాలన సాగించలేదు; ప్రజలకు మేలు చేయలేదు.

అసలు బంజరు బంజరు అనదగినగాని వాటిని పూర్తి వినియోగానికి తేవడం పేదలకు సాధ్యంగాదు. నాగార్జున సాగరంగాని, మరేదైనా గాని ప్రాజెక్టుల వివక్షతలేకుండ, విశాలమైన క్షేత్రాలను వ్యక్తిగతంగానైనా పేదలకిచ్చి, సేవా సహకార సంఘాల ద్వారాగాని, మరో యే ద్వారా గాని వారిని సమీకరించి భూమి వ్యవసాయ యోగ్య మొనర్చుకొనుటకు, నీటి వసతి, సేద్యపు పెట్టుబడి మున్నగునవాని

—కొరవ 11-వ పేజీలో.

రాజధాని వదంతులు

శ్రీ గోపాలరెడ్డిగారికి వాణిజ్యమంత్రిత్వం?

స్వర్గీయ పంత్‌జీ స్థానాన్ని భర్తీ చేయడంలో కలుగగల మంత్రివర్గ మార్పులనుగూర్చి, శాఖల సర్దుబాట్లనుగూర్చి ఢిల్లీలో వూహాగానాలు జరుగుతున్నవి; వదంతులు వ్యాపిస్తున్నవి. ఈ వూహలలో ప్రస్తుతం రివిన్యూ, పౌర వ్యయ శాఖామాత్యులుగావున్న డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారికి క్యాబినెట్ మంత్రిత్వ హోదాయిచ్చి, వారికి వాణిజ్య పరిశ్రమల శాఖలు అప్పగించబడవచ్చుననేదిఒకవూహ. ఈవూహలు, వదంతులు ఒక రూపానికి రాలేదు; ధృవపడలేదు. శాఖ ఏదైనా శ్రీ గోపాలరెడ్డిగారికి క్యాబినెట్ హోదారావడం అందరం అభిలషించదగిన విషయం.

శ్రీ రంగనాధ యాత్రా స్పెషల్

19-4-61 తేది నెల్లూరినుండి బయలుదేరును

75 రోజులు : కాశీ, బదరి, కాశ్మీర్, రాజస్థాన్, పంచద్వారక యాత్ర

ఈ యాత్రకు 1-వతరగతి, 3-వతరగతి స్పెషల్ టూరిస్టుకార్లు [illegible]

10 టిక్కెట్లు [illegible]

3-వ తరగతి టిక్కెట్టు భోజనముతో సహా : [illegible] రూ. 350/- [illegible]

రూ. 50/- లు పంపిన సీట్లు రిజర్వుచేయబడును - పూర్తి వివరములకు:-

వెల్లంకి జ్యూయలరీ, చిన్నబజారు—నెల్లూరు.

శ్రీ రంగనాధ యాత్రాస్పెషల్, 21/352, [illegible]—నెల్లూరు.



లావోస్ సమస్య-

కెన్నెడీ పథకం ఉత్తమమైనది- దానిని త్రోసివేయవలసిన అవసరం అవకాశం రష్యాకుండబోదు

ఈ శీర్షికలో అనేక పర్యాయములు మేమిట్లు హెచ్చరించియుంటిమి: "ప్రకాశం–పట్టాభి సీతారామయ్యగారిలు పరస్పరం ఎంతపద్యాన్ని ప్రకటించుకుంటూవున్నా, వీరిని వెంటనే ఎదుర్కొనే సమస్యలను – లావోస్‌లో, కాంగోలో–ఉభయులు పరిష్కారమార్గాన్ని కనిపెట్టకపోతే, మళ్ళీ ప్రపంచయుద్ధం తిరగవచ్చును. నిజానికి ఆ రంగాలలో వీరుభయులు అపరైన పహిల్వాన్లు. ఆ రంగాలకు, వీరి కలయిక వల్లనే, శాంతి చేకూరగలదు' అంతేగాక మేమిట్లంటిమి: 'కాంగోలో రష్యా ఆరంభించిన గొడవను లావోస్‌లో అమెరికా ఆరంభిస్తే, ఈ పేచీలు తెగకతెగవు.'

ప్రపంచంలో, సూక్ష్మబుద్ధితో యీరంగాలను పరిశీలించినవారంతా మా హెచ్చరికల సారాంశాన్నే తమ పరిశీలన ఫలితంగా వెల్లడించారు. దానిప్రభావం పడింది. కర్యవసానం:

(1) చైనాను లావోస్ జోలికిపోకుండా రష్యా కాపాడింది. స్వయంగా తానే అందులో ప్రవేశించి, అమెరికా ఎంత మద్దతు తిరుగుబాటుకి చేసిందో అంతేసాయాన్ని తిరుగుబాటుకి తానూ చేసింది.

(2) అమెరికా తన లావోస్ నీతిని పరిపూర్ణంగా మార్పుచేసింది. లావోస్‌లో తటస్థ ప్రభుత్వం ఏర్పడితే రష్యాతోపాటు తానూ దానిని బలపరచడానికి సిద్ధమని అమెరికా ప్రకటించింది, అట్టి ప్రభుత్వ నిర్మాణానికి కృషి చేస్తూ, అందులో రష్యాసాయాన్ని కోరింది. అనగా, కాంగోలో రష్యాగావించిన ఆరంభ శూరత్వాన్ని అనుకరించలేదు. కాగా, పూర్వం తనదేశప్రభుత్వం లావోస్‌లో చేసిన తప్పిదాన్ని గమనించి, కెన్నడీ తన ప్రభుత్వపు లావోస్ నీతినే మార్పుచేసినాడు.

(3) లావోస్‌లో కాంతికోసం అటు బ్రూషేవ్ సాయాన్ని, ఇటు నెహ్రూ సాయాన్ని అర్థిస్తున్నాడు, కెన్నడీ. ఆయన దూత మాస్కోనుంచి 1,750 మైళ్ళదూరం ప్రయాణించివెళ్ళి, అక్కడవున్న బ్రూషేవును కలిసి, కెన్నడీపంపిన అత్యవసర సందేశాన్ని అందజేసి, లావోస్ శాంతికై సాయాన్ని అర్థించినాడు. ఈదూత రష్యాలోని అమెరికా రాయబారి లెవెలిన్ థాంప్సన్. ఆయన మంచితనం, సామర్థ్యం బ్రూషేవ్ ఆదరాభిమానాలకు పాత్రమైనవి.

(4) అదేతనిమీద ఇటు నెహ్రూవద్దకు కెన్నడీ తన 'లోకసంచారి' దూతను (అవెరెల్ హారిమన్) పంపి, లావోస్‌పై అభిప్రాయాలను తెలుసుకుని, తరిగీ చర్చలు సాగించడానికి ప్రదేశాంగమంత్రిని (డీన్‌రస్క్) స్వయంగా పంపుతున్నారు. (పాకశాసనీ ఈ కంస్తులంచేపరికి రస్క్ మహాశయుడు ఢిల్లీ రాకేవస్తాడు).

లావోస్ సమస్య కాంగో సమస్యకంటె చాల సులభమైనది. దీని చరిత్ర వింటారా?

ప్రస్తుతం ఆ సీమలోని కొండవాగులకు ఈవైపునా ఆవైపునా అడవుల్లో, కొండల్లో దాగి అమెరికన్, రష్యన్ మిలిటరీ దళాలున్నవి. ఒకవైపున గుర్తుతెలని అమెరికన్ విమానాలలో పారాషూట్ దళాలు దిగి మందుగుండు సామాగ్రి, వస్త్రాలు, ఆహారం సప్లయి అవుతున్నవి. రెండోవైపున, కొన్నిమైళ్ల దూరాన, రష్యన్ ఇల్యూషిన్ విమానాలలో హెలికాప్టర్లు, మార్టర్లు, అసాల్ట్‌గన్స్ సప్లయి అవుతున్నవి; వాటిని ప్రయోగించే అంగబలం కూడా వాటితోపాటు దిగింది. ఈవిధంగా ఉభయపక్షాలు నిరంతరం యుద్ధసన్నద్ధంగా వుంటున్నా, యుద్ధంమాత్రం జరగదు. ఇటు అమెరికన్ అనుచరులు, అటు రష్యా అనుచరులు, కేవలం బౌద్ధధర్మానురక్తులు! మహా జీవకారుణ్యమూర్తులు. ఒకరొన్నొకరు చంపుకో రాదని వారి మతం. తుపాకులు, ఫిరంగులు ప్రేలుతూనేవుంటవి. కాని, అవి మనుష్యులను చంపవు. బుద్ధుని కృపవలన మనిషిగురి తప్పి తప్పిపోతుండట.

లావోస్‌లో తలంకు రత్నం రాకుమారులు. రైతులటో, ఇటో భక్తి, శ్రద్ధలతో, బహు నెమ్మదిగా, తీరికగా అనుసరిస్తూవుంటారు– వారు నిర్దోషులు! ప్రజాస్వామికం లేక విప్లవం అనేశబ్దాల తాత్పర్యం వారికేమీ తెలియదు. ఇక రాకుమారులలో ముఖ్యుడు మన సువన్నయ్య. కంబోడియా రాకుమారుడు, నాయకుడు అయిన సిహనౌక్ మహాశయునికి యితడు మిత్రుడు. అతడివలె యితడూ తటస్థుడు. ఈయనతోను పాశ్చాత్య తాత్త్వికులో యిదివరకే విన్నారు.

రెండవరాకుమారుడు బౌనయ్య. కామినులన్నా, పానీయములన్నా ఈయనకు మహా ప్రీతి. ఈయనకు అపరైనఅండ జనరల్ ఫౌమయ్య.

మూడవ రాకుమారుడు సౌఫణయ్య. పాథేలావో అనేకంపానికి ఈయన నాయకుడు.

—కొరవ 10-వ పేజీలో.



లింకన్, విల్సన్, రూజ్‌వెల్టులను మించిన ధోరణిలో కథనడిపిస్తున్న అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ.

ఈ వారం లో మన దేశం

ఇండియా జనాభా

ఈ ఏడాది సేకరించిన జనాభాలెక్కల ప్రకారం భారతదేశ జనాభా 43 కోట్ల 80 లక్షలని తేలింది. గడచిన పదేండ్లలో దేశం మొత్తంమీద జనాభా పెరుగుదల నూటికి 21.49 వంతులని లెక్కించబడింది. ఇందులో పురుషులశాతం 23.01 కాగా స్త్రీలశాతం 22.18 వరకు పెరిగింది. పురుషులు 22,49,57,948 మంది; స్త్రీలు 21,14,66,481 మంది. ప్రతివెయ్యిమంది పురుషులకూ 940 మంది స్త్రీలు వున్నారు. దేశం మొత్తంమీద చదరపుమైలుకు జనసాంద్రత 384 అని లెక్క తేలారు. పదేండ్లనాటికంటె 66 మంది పెరిగారు. దేశంమొత్తం జనాభాలో అక్షరాస్యులసంఖ్య నూటికి 23.7 వంతులకు పెరిగింది. 1951 నాటికంటె ఇది 7.1 శాతం పెరిగింది. పురుషులలో అక్షరాస్యులసంఖ్య 33.9 శాతం పెరుగగా; స్త్రీ జనాభాలో యిది 12.8 శాతం వరకే పెరిగింది. దేశంలోని మొత్తం జనాభాలో పల్లెవాసులసంఖ్య నూటికి 82 వంతులుకాగా, పట్టణవాసుల జనాభా 18 వంతులని తేలింది. గతపదేండ్లలో యీ నిష్పత్తిలో చెప్పుకోదగ్గ మార్పు లేకపోవడం గమనార్హం.

రాష్ట్రాలన్నింటిలోకి ఎక్కువ జనాభా అభివృద్ధి అస్సాంలో (34.30 శాతం) జరిగింది. దాని తర్వాతిస్థానం పశ్చిమ బెంగాలుది. (32.3 శాతం) దేశములోకెల్లా జనసంఖ్యలో తక్కువ అభివృద్ధి జరిగింది మద్రాసులో (11.73 శాతం). మన ఆంధ్రప్రదేశ్ జనాభా 3 కోట్ల 60 లక్షలు. గత పదేండ్లలో నూటికి 15.63 వంతుల పెరుగుదల కనిపించింది. అంటే సరాసరి జనాభా ప్రమాణానికి (21.49 శాతం) జనాభాతక్కువ పెరుగుదల ఆంధ్రప్రదేశ్‌లో కానరావడం శుభసూచకం.

దేశమంతటిలోకి జనసంఖ్యలో కలకత్తా నగరం అగ్రస్థానం (55.5 లక్షలు) అందుకున్నది. ద్వితీయస్థానం బొంబయి నగరానికి దక్కింది (దాని జనసంఖ్య 41.5 లక్షలు). ఢిల్లీ జనాభా 27 లక్షలు. మద్రాసు, అహమ్మదాబాద్, హైదరాబాద్ నగరాలు, ఒక్కొక్కదాని జనసంఖ్య ఇరవై లక్షలకు పైబడేవుంది.

—కొరవ 11వ పేజీలో.

స్త్రీల ఆరోగ్య సౌభాగ్యములకు
లోధ్ర





కేసరి కుటీరం
ప్రైవేట్ లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14.
సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్

అశోకా రాయల్ టాల్క్ పౌడర్ డీలక్స్ నూతనోత్సాహనికి, మరులు గొలుపు పరిమళానికి



కేలాది సినీతారలు, సౌందర్యవతులు ఈ అపూర్వమైన రాయల్ టాల్కు పౌడరు, డీలక్సును ఉపయోగించి, వారి సౌందర్యమును పెంపొందించుకొంటున్నారు.

విజయా కెమికల్సు
35, క్లైమెన్స్ రోడ్డు,
కిల్పాక్కం - మద్రాసు-7.

స్టాకిస్టు:- రామా ఏజన్సీస్ - నెల్లూరు



ఆంధ్ర శాసన సభ

తృతీయ ప్రణాళిక తొలిసంవత్సరంలో

తొమ్మిది ఇరిగేషన్ పథకాలు: అందులో కావలికాల్వగూడా

—మంత్రి శ్రీ అల్లూరి వివరణ

శాసనసభ బడ్జెట్ సమావేశాలు దాదాపు పూర్తి అయినట్లే. ఈవారంలో మిగతావద్దు లపై చర్చలు సాఫీగా జరిగిపోతాయి. నదీ జలాల వివాద సమస్య చర్చకు వచ్చింది. బడ్జెటు సమావేశాల ముగింపు, తృతీయ పంచ వర్ష ప్రణాళిక ప్రారంభం ఒకే సమయంలో జరగడం గమనార్హమైన విషయం. రాష్ట్రి ప్రగతి, శాసనసభ సమావేశాలలో చర్చించ బడింది. శాసనసభ్యులు రాష్ట్రాభ్యుదయం కోసం, ప్రత్యేకించి తమతమ నియోజకవర్గ అవసరాలగురించి అనేక సూచనలు చేశారు. సభ్యులప్రసంగాలువిని, 'మంత్రులు లెక్కకు మిక్కుటమైన' వాగ్దానాలు చేశారు. వాట న్నింటినీ యిచ్చట ఏకరువుపెట్టడం సాధ్యం గానిపని. కాని మంత్రుల వాగ్దానాలన్నీ నెరవేరితే, రాష్ట్రాభివృద్ధి మహాద్భుతంగా వుండగలదనిపిస్తుంది.

పరిపాలనా దృష్టితోను, రాజకీయంగాను చూచినప్పుడు శాసనసభల ప్రాముఖ్యం తక్కు వచెప్పనక్కరలేదు. ఫిబ్రవరి ఆఖరువారంనుండి మార్చి నెలాఖరువరకు జరిగిన యీ సమావే శాలలో పరిపాలన లోపాలనేకం బహిర్గతమై వుంటాయి. వాటిని సవరించుకుంటామని అయాశాఖలమంత్రులుగూడ హామీలిచ్చారు. రాష్ట్రపరిపాలనగురించి అనేక ప్రభుత్వవిధా యాలనుగూడ మంత్రులు వెల్లడిచేశారు. సూచనలు చేసేవరకే సభ్యులపని కాగా, హామీ లను, విధానాలను అమలుజరపవలసింది మంత్రుల బాధ్యత. దీనిఫలితం తర్వాతగాని తెలియదు.

అందరిదృష్టి రాజకీయాలవైపే

శాసనసభల సమావేశాలను సింహావ లోకనం చేసుకున్నప్పుడు రాష్ట్ర రాజకీయా లనుగూడ విస్మరించలేము. ఇటీవల పాలక వర్గం (కాంగ్రెసుపక్షం)లోని రెండు ముఠాల వారు చేసుకున్న రాజీ, దాని ప్రభావముగూడ చాల ప్రధానమైన విషయం. రాజీయేమో కుదిరిందిగాని, ఆ తర్వాత జరగవలసిన విష యాలలో, ముఖ్యంగా మంత్రివర్గవిస్తరణ విషయం ప్రతిష్టంభన ఏర్పడడంవల్ల క్రిందటి వారానికీ, యీ వారానికీ పెద్ద మార్పులేమీ లేవు. శాసనసభ్యులు ముఖ్యంగా కాంగ్రెసు సభ్యులకు శాసనసభ చర్చలలో ఆసక్తి లేకుండా పోయింది. ఉదయం నుండి సాయంత్రందాకా లాబీ చర్చలలోనే వారి కాలం గడిపోతున్నది. క్రొత్తమంత్రులెవరు అనే విషయంపై వూహాగానాలు, ఆయా నాయకులవద్ద వారి అనుచర శాసనసభ్యుల చర్చలు నిర్విరామంగా సాగుతున్నవి. ఈ వారంలో ఒకరోజున అసెంబ్లీ సమావేశానికి కావలసిన "కోరమ్" కూడా కొంతసేపు లేకపోయిందంటే, శాసనసభ్యుల దృష్టి ఎటువున్నదీ సులభగ్రాహ్యం.

—కొరవ 11-వ పేజీలో.

ఆంధ్రవిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షత

ఆంధ్రవిశ్వవిద్యాలయ ఉపాధ్యక్ష పదవికి డాక్టరు లక్ష్మణస్వామి మొదలి యార్ ఉపసంఘం సూచించిన పేర్ల జాబితాను గవర్నరు నిరాకరించి, వే రొక మూడుపేర్లను సూచించవలసిం దిగా కోరారట. ఆ ఉపసంఘం శ్రీ యం. ఆర్. అప్పారావు, శ్రీ కె. వి. గోపాలస్వామి, డాక్టరు ఏ. యల్. నారాయణగార్లను సూచించింది.

ఈ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్ష నియామకం విషయంలో డాక్టరు సర్వే పల్లి రాధాకృష్ణన్ జోక్యం కల్గించుకో వడంవల్ల అందులో ప్రతిష్టంభన ఏర్ప డిందని, శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య ఆరోపించగా, ముఖ్యమంత్రి దానిని ఖండించారు.

ఏమైనా విద్యారంగంలో గూడా రాజకీయాలు ప్రవేశించడం, పలుకు బడులు పనిజేయడం దేశదౌర్భాగ్యం!

నెల్లూరు మూలపేటలో వేంచేసియుండు

శ్రీ వేణుగోపాలస్వామివారి బ్రహ్మోత్సవము

27–3–61 తేది మొదలు 6–4–61 తేది వరకు జరుగును.

భక్తులెల్లరు విచ్చేయ ప్రార్థన.

31–3–61 హనుమంతసేవ శ్రీ చిన్నచంద్రయ్య & Co. పంతికేట-నెల్లూరు

1–4–61 గరుడసేవ శ్రీ మాగుంట కోదండరామిరెడ్డిగారు

(యీ సంవత్సరం గరుడసేవ బంగారుగరుడవాహనంపై అతివైభవముగా జరుపబడును)

2–4–61 కళ్యాణం – సాయంత్రం 4 గంటలకు యేనుగవాహనం

శేట్ మూరా వెంకటరెడ్డిగారి దానకర్తృత్వము ప్రకారము.

గొప్ప నాదస్వర కచ్చేరి

తంజావూరుజిల్లా, కుంభకోణం తాపురస్తులు నాదస్వర ఇద్వైనన్నార్

జ్ఞానజ్యోతి బిరుదములుగల ప్రఖ్యాత

శ్రీ కె. మహాలింగం అండ్ రామలింగం

తవుల్ విద్వాన్ అయజ్ఞానకళాకళానిధి

శ్రీ ఎ. దక్షిణామూర్తి (పడపాతి మంగళం) ప్రపంచ చక్రవర్తి

తవుల్ విద్వాన్, జ్ఞానజ్యోతి కలియుగ నందీశ్వర్, లంగభూషణ

డి. రామదాసుపిళ్ళె (కేరళ) ప్రపంచ చక్రవర్తి

పై వారి నాదస్వర వాయిద్యం 1–4–61 తేది నుండి 3–4–61 తేది వరకు ప్రతి దినం సాయంత్రము 6 గంటల నుండి రాత్రి 9–30 గంటల వరకు కచ్చేరియున్నది. - కావున శ్రీ స్వామివారి ఉత్సవములో పాల్గొనెదరు.

గొప్ప బుఱ్ఱకథలు

4–4–61 రాత్రి 9 గం. నుండి 1 గం. వరకు వీరాభిమన్యు లేక మహారథికర్ణ

5–4–61 ,, భక్త రామదాసు

రాజమండ్రి వాస్తవ్యులు

నిడదవోలు అచ్యుతరామయ్య అండ్ పార్టీ వారిచే

(రేడియో గాయకులు రికార్డిస్టు ఆల్ ఇండియా ఫేమ్)

పై బుఱ్ఱకథలు జరుపబడును.

6–4–61 రాత్రి 9 గం. నుండి 1 గం. వరకు

గుంటూరుజిల్లా, తెనాలి తా॥ వాస్తవ్యులైన మునగపాటి పంటకాలువ ఆనావారల

బెజవాడ నగరాజకువారిగారిచే

(రేడియో గాయకులు అండ్ రికార్డిస్టు)

శ్రీ కృష్ణరాయభారము హరికథా కాలక్షేపము జరుపబడును.

ఇట్లు,

—శ్రీ వేణుగోపాల స్వామివారి ధర్మకర్తలు.

ఇతర జిల్లాలు

ఐదు జిల్లాలలో పోలియోవ్యాధి

ఆంధ్రదేశంలో పోలియో (శిశు పక్ష వాతం) వ్యాధి బిడ్డలపాలిటి మహమ్మారిగా తయారైంది. 'పోలియో' బ్రహ్మరాక్షసిని చూచి తలిదండ్రులు భయకంపితులై పో తున్నారు. ఇప్పటికి యీ వ్యాధి ఆంధ్ర దేశంలో ఐయిదుజిల్లాలకు–కృష్ణా, గుంటూరు ఖమ్మం, పశ్చిమ గోదావరి, నెల్లూరుజిల్లాలకు వ్యాపించివుంది. కృష్ణా,గుంటూరుజిల్లాలలోనే యీ వ్యాధి యెక్కువగా వున్నది. ఈ రెండు జిల్లాలలోనే దాదాపు 800 పోలియో వ్యాధికేసులు కనుగొనబడినవి. కాని యీ వ్యాధికి గురైనపిల్లలలో యేకొద్దిమందిమాత్రమే మృతిచెందినట్లు గుంటూరు జనరల్ ఆస్పత్రి డాక్టర్లు యిటీవల ప్రకటించారు. కాని గుడి వాడలో యీ వ్యాధిసోకిన 12 మందిలో 4 గురు మరణించినట్లు తెలుస్తున్నది.

కేంద్ర ఆరోగ్యశాఖాధికారులు, పూనాలు వైరస్ పరిశోధనాసంస్థ, బొంబాయిలోని హాఫ్‌కిన్ పరిశోధనాలయం డాక్టర్లు, గుంటూరు విశాఖపట్టణం జనరల్ ఆస్పత్రుల డాక్టర్లు ఆంధ్రదేశంలో పోలియోవ్యాధి సోకిన ప్రాంతాలలో పర్యటిస్తున్నారు.

విజయవాడ వైద్యసంఘం ఆధ్వర్యాన యీ వారం విజయవాడలో, పోలియోవ్యాధిని గురించి చర్చావేదిక (సెమినార్) జరిగింది. డాక్టరు కొమర్రాజు అచ్యుతరావు అధ్యక్షత వహించిరి. ఈ వివరణలో, మద్రాసు, విజయవాడ, గుంటూరు, హైదరాబాద్, బొంబాయినుంచి వచ్చిన డాక్టర్లు, వైద్య నిపుణులు పాల్గొని యీ వ్యాధి లక్షణాలు, నివారణ, చికిత్స, పరిశోధనగురించి తమ అభిప్రాయాలను తెలియజేశారు.

1949 నుండి యీ పోలియోవ్యాధి అంటు రోగంగా వుంటున్నదని, అది యిప్పుడు స్థిర పడిపోయిందని, యీ పోలియో వ్యాధిని నివారించగల మందులు ప్రస్తుతం దేశంలో లేవని బొంబాయి గ్రాంటు మెడికల్ కాలేజి పాథాలజీ ప్రొఫెసర్ డాక్టర్ పి. వి. ఘర్ పూరే అన్నారు. కాని రోగ నిర్ణయంచేసి తగిన సహాయం చేయగలస్థితిలో వున్నామని డాక్టర్ ఏ. బాలసుబ్రహ్మణ్యం (పూనారు) అన్నారు. ఆంధ్రదేశంలో వ్యాపిస్తున్న పక్ష వాతం తాత్కాలికమాత్రం ఏర్పడుతున్నదని గుంటూరు వైద్యకళాశాల పెడియాట్రిక్స్ ప్రొఫెసరు డాక్టర్ ఆర్. వి. రెడ్డి చెప్పారు. డాక్టర్ ఘర్‌పూరే ఆధ్వర్యాన యీవ్యాధిని గురించి పరిశోధనలుజరుగుతున్నట్లు గుంటూరు వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా॥ జగన్నాధ రెడ్డి అన్నారు. ఈ వ్యాధి నివారణలో పని చేసే "టి" ఇంజక్షను తయారుచేయాలని విశాఖ పట్నం వైద్యకళాశాల అసోసియేట్ ప్రొఫె సర్ డా॥ సి. వాసుదేవశర్మ అన్నారు.

— కొరవ 9-వ పేజీలో.



"నాజీవిత కార్యములన్నీ మా అమ్మ సీతమ్మకే అంకితం!"

★

శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి మాతృప్రేమ: తన తల్లిపేర హరిజనకవికి సన్మానం

"నా తల్లి మరణానికై చింతించని దినమంటూ లేకపోయినా 102 సంవత్సరాలు బ్రతికినందున మా యమ్మ సుదీర్ఘ మాతృవాత్సల్యాన్ని అనుభవించిన నాకు ఆమె మరణం వచ్చేదాకా పాపానికి గురిచేస్తున్నట్లున్నది. ఏదో తెలియని కొరత నాలో ఏర్పడినది... ఆమె పేరుతో యిప్పటికే వృత్తి విద్యలనేర్పు 'సీతమ్మ పారిశ్రామిక పాఠశాల'ను స్థాపించి నిర్వహించుచున్నాము. మా హాస్టలులో జబ్బుపడిన పిల్లలకై ప్రత్యేకముగ ఒక చికిత్సాలయమును ఆమెపేర నిర్మించినాను. ఇది గాక మరి కవులతో మా గ్రామమున ఒక కాన్పులవార్డు ఆమెపేర నిర్మించ నుద్దేశించి యున్నాను. ఒకటి యనేల—నాజీవిత కార్యములన్నీ ఆమెకే అంకితమిస్తున్నాను. ఇట్టివి ఎన్ని చేసినను ఆమె ఋణాన్ని తీర్చుకొనలేను"—

అని తెలియబర్చారు శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి—ఆమె ఉత్తరక్రియల సందర్భంలో వెలువరించిన 'మాయమ్మ సీతమ్మ'లో.

బాలకృష్ణారెడ్డిగారు ఏమనిచేసినా, వారి రీతి జరిగినా విలక్షణంగా వుంటుంది. ఇంత పెద్దహాస్టలు, యింత క్రమశిక్షణతో చక్కగా జరిగే హాస్టలు రాష్ట్రంలో లేదు. ఇంతమంది రాష్ట్ర, దేశ నాయకులను రప్పించుకున్న హాస్టలు, ప్రశంసింపించుకున్న హాస్టలుకూడా లేదు. మాతృ చేతులో చిన్నగావుంటే వుండవచ్చుగాని, మాతృపూజను యింత బ్రహ్మాండంగా జరిపిన సంఘటన లేదు. అట్లాగే సేవా రజతోత్సవ సన్మానభాగ్యం పొందిన వ్యక్తి గాని; సేవాచిహ్నంగా ఉన్నతమైన వాస్తు శిల్పకళావిలసితమైన యశోద్వారం వెలసిన సాదృశ్యంగాని లేదు. ఈనాడు తన మాతృమూర్తి ఉత్తరక్రియల సందర్భాన్ని కూడా ఒక కవితా వేదికగా, కవితా రచయితల సమ్మేళనంగా శ్రీ బాలకృష్ణారెడ్డి ఒనగూర్చగలిగారంటే అదీ వారి విశిష్టతేమో ననిపిస్తుంది.

'మందాకిని' సంపాదకులు శ్రీ మరుపూరు కోదండరామరెడ్డిగారి అధ్యక్షతన 19 తేది వాకాడులో సమావేశం జరిగింది. హరిజన శాసనసభ్యుడు, కవి శ్రీ నంబూరు శ్రీనివాసరావు వేదిక నలంకరించారు. ఆంధ్రపత్రిక ప్రచురణకర్త శ్రీ శివలెంక రాధాకృష్ణ, ఆంధ్రపత్రిక దినపత్రిక నిర్వాహకుడు శ్రీ శ్రీరాములు; ఆంధ్రపత్రికకు సంబంధించి మరొక యిరువురు; ఆంధ్రప్రభ (చిత్తూరు) నిర్వాహకుడు శ్రీ టి. కృష్ణ, సహాయ సంపాదకుడు శ్రీ గొల్లపూడి మారుతీరావు; నెల్లూరు నుండి 'జనవాణి' సంపాదకుడు శ్రీ గంగా రమణయ్య, 'నెల్లూరున్యూస్' ఎడిటరు శ్రీ ఇస్మాయిల్, శ్రీ అప్పల అంజనేయులుగుప్త శ్రీ కోట ఆదిశేషయ్య, గూడూరు విలేఖరులబృందం—ఇత్యాది పత్రికాధిపతులు, సంపాదకులు, విలేఖరులు సదస్యుల స్థానాలను స్వీకరించారు.

శ్రీ బాలకృష్ణారెడ్డి అందరికి మల్లెదండలతో చిరునగవుతో స్వాగతమిస్తూ, తనతల్లిపై తనకుగల ప్రగాఢ భక్తిని వివరిస్తూ, తల్లి ఆశీర్వాదంపొంది పూనుకున్న ఏపనీ విఫలంకాదని తన విశ్వాసమని చెప్తూ – "ఎవరైనా తమ తల్లులను గౌరవించడం, పూజించడం అలవరచుకుంటే నేను కృతకృత్యుడనైనట్లు భావిస్తాను" అన్నారు శ్రీ బాలకృష్ణారెడ్డి. ప్రతి సంవత్సరం మార్చి 19 తేది తన తల్లిని స్మరించి ఒకకవిని సత్కరించదలచానని వివరిస్తూ, శ్రీ బాలకృష్ణారెడ్డి శ్రీ నంబూరు శ్రీనివాసరావును కాశ్మీరు శాల్వతో నూటపదార్లతో ఘనంగా సన్మానించారు.

సభాధ్యక్షులు శ్రీ కోదండరామరెడ్డి శ్రీనివాసరావుగారిని, వారి రచనలను సదస్యులకు పరిచయం చేశారు. శ్రీ శ్రీనివాసరావు స్వీయ కవితను భావోద్రేకపూరితంగా చదివి, తన పూర్వీకులు నెల్లూరుజిల్లా వాదిలివారేనని

—కొరవ 9-వ పేజీలో

పంచాయతీ మాజీ అధ్యక్షురాలికి జరిమానా

క్రొత్త అధ్యక్షునికి రికార్డు స్వాధీనం చేయనందుకు

సూళ్లూరుపేటతాలూకా అండగుండాల పంచాయతీ మాజీఅధ్యక్షురాలు శ్రీమతి చిల్లకూరు చెంగమ్మ, తనకు రికార్డులు స్వాధీనం చేయలేదని క్రొత్త అధ్యక్షుడు శ్రీ వేనాటి మునిరామిరెడ్డి గూడూరు మునిసిఫ్‌మెజిస్ట్రేటుకోర్టులో కేసుబెట్టగా విచారించి, ఆమెకు రూ. 75 లు జరిమానా విధిస్తూ తీర్పుచెప్పారు.

పదవీ విరమణా సంతరంగూడా ఆమె అధ్యక్షురాలుగా వ్యవహరించిందనే ఆరోపణ రుజువుకాలేదని వెలిబుస్తూ త్రోసివేయబడింది.

పదవిపోయినా రికార్డులివ్వని సొదృశ్యాలు జిల్లాలో అనేకంవుంటున్నవి.

కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. డే

—o—

ఆదర్శగ్రామం చిన్నచెరుకూరు సందర్శనం

కేంద్ర సమాజాభివృద్ధి, సహకారశాఖా మాత్యులు శ్రీ యస్. కె. డే 27 తేది రాత్రి 11 గంటలకు కాళహస్తినుండి కారులో నెల్లూరు విచ్చేశారు. వారితోకూడా రాష్ట్ర అడిషనల్ డెవలప్ మెంటు కమీషనరు శ్రీ సి. నరసింహంగారుకూడా వచ్చారు.

28 తేది ఉదయం కోటకల్లికూడూరు సమితిలోని ఆదర్శగ్రామం చిన్న చెరుకూరు; ఇందుకూరుపేట సమితిలోని ఇందుకూరుపేట గ్రామాలకు వారి కార్యక్రమం నిర్ణయించ బడిందిగాని, కాలాతీతమైనందున ఒక చిన్న చెరుకూరు కార్యక్రమాన్ని చూచుకొని శ్రీ డే ఒంగోలు వెళ్లారు.

చిన్న చెరుకూరులో ఏర్పాటైన కోటకల్లి కూడూరు సమితిసభ్యుల సమావేశంలో శ్రీ డే ప్రసంగిస్తూ, యీ పద్ధతి సాధకబాధకాలను, పంచాయతీరాజ్య జయాపజయాలను ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనుటకు తాను పర్యటనకు పూనుకొన్నానని, తానుచేసే యీ ఆయుక్తప్రశ్నలకువచ్చే సమాధానాలనుబట్టి సమితుల జయాపజయాలు నిర్ణయించవలసి వుంటుందని శ్రీ డే అంటూ, సమితిసభ్యుల నుద్దేశించి యీక్రింది ప్రశ్నలు వేశారు.

1. మొత్తం సమితి సభ్యులందరూ నిర్ణయాలు చేస్తున్నారా? లేక ఒక్క అధ్యక్ష, ఉపాధ్యక్షుల బాధ్యతకు అప్పగిస్తున్నారా?
2. సమితి సిబ్బందిమీద చేస్తున్న ఖర్చుకు తగిన ప్రతిఫలం పొందుతున్నారా?
3. సమితిలోని అన్ని గ్రామాలకు సౌకర్యాలు గాని, ఆర్థికవనరులు గాని న్యాయంగా పంపిణీ అవుతున్నవా?
4. గ్రామాలలో వుపయోగపడకుండా వున్న మానవశక్తిని సద్వినియోగం చేసుకుంటున్నారా?
5. సమితిలో వెనుకబడిన జాతులకు సహాయం అందుతున్నదా?

—కొరవ 9-వ పేజీలో.

గుమాస్తా నియామకం: అల్లూరు పంచాయతీలో రభస!

పంచాయతీ పరిపాలన ఎంత పంకిలంగా దిగజారిపోతుండేది, మన గ్రామస్తులు బాధ్యతగల పదవులకు యింకా ఎంత అనర్హులుగా వుండేది రుజువుచేయుటకు అనుదినం జరుగుతున్న సంఘటనల వరుసే, నెల్లూరు జిల్లాలోని పెద్దపంచాయతీ అయిన అల్లూరులోకూడా ఒకటి జరిగింది.

పంచాయతీ గుమాస్తా నియామకం సమస్య వచ్చింది. అలాంటిది సహజంగా నిర్వహణపాలనకు సంబంధించినది. ఏ అధ్యక్షుడో లేక ఎగ్జిక్యూటివ్ ఆఫీసరో చేయవలసినది. అధ్యక్షుడు ఒకరిని నియమించాలను కున్నారు. కాని దానిని అధ్యక్షుని వ్యతిరేకవర్గం వ్యతిరేకించింది. కడకు యీ చిన్న సమస్య పంచాయతీలో చర్చనీయాంశమైనది. ఇరువర్గాలకు ప్రతిష్ఠాకర సమస్యగా పరిణమించింది. అధ్యక్షు ఎన్నికకు జరిగినంత ప్రచారం జరిగింది; కట్టింపులు పెరిగినవి. చివరకు ఈ విషయమై జరిగిన ఓటింగులో అధ్యక్షుని వర్గమే గెలిచింది. వీరికి 8 ఓట్లు, వీరి వ్యతిరేక వర్గానికి 5 ఓట్లు వచ్చినవట. ఇందులో అధ్యక్షుడంటే శ్రీ కాటంరెడ్డి ఆదినారాయణరెడ్డి; వారి వ్యతిరేకపక్షమంటే శ్రీ పాణకా చంద్రశేఖర రెడ్డిగారికి సంబంధించిన దనేది పాఠకులకు తెలిసినదే.

గ్రామాభివృద్ధి విషయాల్లో పోటీపడడం, గ్రామ సమష్టి విషయాల్లో అక్రమం జరుగుతుంటే దానిని నిరోధించడంవంటి పనులకు పంచాయతీ సభ్యులు పూనుకోవడం వుచితంగాని; నిర్వహణపాలనకు సంబంధించిన యిలాంటి స్వల్పవిషయాల్లో యింత రభసచేసుకోవడం విచారకరమైన విషయం. —ఓ. వి.

జవిమ్మావారి లివర్‌క్యూర్
పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు

మా డాక్టరు ప్రతి నెలా వచ్చెదరు

మా ఖాతాదారుల సౌకర్యానికి - లాభానికి యీ దిగువ కనుపరచిన ప్రదేశాలలో ప్రతి మాసంనిర్ణీత తేదీలలో - సలహాలు పొందుటకు మా డాక్టరు అందుబాటులో వుందురు.

ప్రదేశము:	తేది:	సమయం:	అడ్రసు:
నెల్లూరు	6 ఉ.	9 గం. నుండి 12 వరకు:	అజంతా హోటల్ - ట్రంకురోడ్డు.
సికింద్రాబాద్	8 ,,	9 ,, నుండి 12 వ.	సాయంత్రము 3 గం. నుండి 5 గం. వరకు తాజ్ మహల్ హోటల్ - సరోజనీ దేవిరోడ్డు
హైద్రాబాద్	9 ,,	9 ,, నుండి 12 వ.	న్యూ తాజ్ మహల్ హోటల్ (లాడ్జింగ్ సెక్షన్) ఓల్డు ఇండియా కాఫీహౌస్ - సుల్తాన్ బజారు.
	26 మ.	3 ,, నుండి 5 వ.	
తెనాలి	12 ఉ	9 ,, నుండి 11 వ.	కన్యకాపరమేశ్వరీ సత్రం.
చీరాల	13 మ	3 ,, నుండి 6 వ.	రాజ్ మహల్ లాడ్జి - (రైల్వేస్టేషను దగ్గర)
గుంటూరు	14 ఉ.	9 ,, నుండి 12 వ.	మెడికల్ స్టోర్సు - కొత్తపేట.

జవిమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు, మద్రాసు-4

బ్రాంచీలు

నె 17/283 రు, హిందుస్ట్రీటు - గాంధీనగర్ - బకింగ్ హామ్ పేటపోస్టు - విజయవాడ-2.
ఓరుగంటివారివీధి - విజయనగరంసిటీ.

గుంటూరు డి॥ మం॥ కోర్టులో

O. S. 184 of 58. E. P. 1405 of 60

నన్నపనేని అంజయ్య —వాది.

ఆలూరి వెంకట్రామయ్య వగైరాలు .... —ప్రతివాదులు.

యీ నెంబరు ప్రతివాద్లు తా॥ యీ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారి ఎదుట 17–4–61 తేదిన ఉదయం 10 గం॥ లగాయితు సా॥ 5 గంటల లోపల పై కోర్టు వారిచే బహిరంగముగా వేలము వేయబడును.

గుంటూరు డిస్ట్రిక్టు, గుంటూరు సబ్ డిస్ట్రిక్టులో చేరిన మందపాడు గ్రామం తా॥ ప్రతివాదులకు హక్కు భుక్తి స్వాధీనములు గల యీలము వేయవలసిన స్థిరాస్తి వివరము:-

(1) డి. నె. 193 కు, రూ. 26–8–0 లు శిస్తు గల య 10–60 ట్లు శేరీ మెరక భూమి సర్కారుపాట రూ. 5300/- లు.

(2) డి. నె. 194 కు, రూ. 4–14–0 లు శిస్తుగల యు 1–95 ట్లు శేరీ మెరక భూమి 11–12–56 తేదిన రూ. 1720/- లకు గుంటూరు D. M. C. వారికి 1-వ ప్రతివాది వ్రాయించియిచ్చిన సెక్యూరిటీ బాండుకు లోబడి సర్కారుపాట రూ. 200/- లు.

(3) డి. నె 195 కు-A నంబరు రూ. 4-14-0 శిస్తు గల యు. 1–71 ట్లు శేరీమెరక భూమి సర్కారుపాట రూ. 850/- లు.

(4) డి. నె 195 కు B-నంబరు రూ. 4-12-0 శిస్తు గల యు. 1–89 ట్లు శేరీమెరక భూమి సర్కారుపాట రూ. 860/- లు.

(5) డి. నె 203 కు 1-A నంబరు రూ. 9-9-0 శిస్తు గల యు. 0–29 ట్లు శేరీమెరక భూమి సర్కారుపాట రూ. 140/- లు.

గుంటూరు డి॥ సత్తెనపల్లి సబ్ డి॥లో చేరిన శిరిపురం గ్రామంలో ప్రతివాద్లు కాపురం చేయు యిల్లు - నివేశన స్థలముకు హద్దులు:-

(1) [తూ] బజారు గ. 6 లు [ద] ధనికుల అన్నపూర్ణమ్మ సొంతగోడహద్దు గ. 30 లు [ప] కార్లి శివరామయ్యకు - ప్రతివాదులకు సడిమధ్యగోడ గ. 6 ల 1 అ. [వు] ఆలూరి లక్ష్మయ్య యిల్లు–స్థలంహద్దు గ. 30 లు. యీ హద్దులమధ్య షుమారు గ. 250 లు స్థలముకున్న ఇందులోని డాబా - పెంకుటిల్లు అందుకు అంటియున్న యావత్తు విశిష్ట కర్ర కల్ప సామాన్లు, తలుపులు, ద్వారబంధములు సదరు యిల్లు మధ్యభాగం డాబా యిల్లున్నా వెనుక ముందు పెంకుటి యిండ్లున్నా.

—సర్కారుపాట రూ. 1000/- లు.

(2) దావడికి హద్దులు:- [తూ] బజారు [ద] ధనికుల కరిమయ్య వగైరాల స్థలము [ప] బజారు [ఉ] ధనికుల రామకోటయ్య, కుంకర పున్నయ్య వగైరాలు. యీ హద్దుల మధ్యయున్న గ. 400 లు స్థలమున్ను యిందులో నాలుగు దూలముల పెంకుటిదావడి అందుకు అంటియున్న తంచలు, రెండుగదుల గోడపును యావత్తు విశిష్ట కల్ప సామానుు.

—సర్కారుపాట రూ. 600/- లు.

(3) దొడ్డికి హద్దులు:- [తూ] పుక్కలూరి పేరయ్య వగైరాలు [ద - ప] బజారు [వు] మూర్తన బుల్లెయ్య. యీ హద్దుల మధ్యయున్న 400 గజాలు స్థలమున్నూ, యిందు చుట్టూ యున్న రాతిగోడలున్నూ యిందులో వున్న పూరిపాకతో సహా.

—సర్కారుపాట రూ. 100/- లు.

వేలము వాయిదా 17-4-61 తేది.

—మిక్కినేని సీతారామదాసు,

వాది అడ్వకేటు.

నెల్లూరు నలుచెరగుల్లో

విమర్శకుడు

ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఏప్రిల్ 3 తేది మధ్యాహ్నం 12 గం॥కు తిరుపతినుండి కారులో సూళ్లూరుపేట చేరి, అక్కడే 1–22 కు ఎక్స్‌ప్రెస్‌లో బెజవాడకు పోయెదరు.

కోట సభలు వున్నవి

2 తేది కోటలో రైతుమహాసభ జరుగుతుందని, ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, డాక్టరు చెన్నారెడ్డి వగైరా నాయకులందరూ వస్తున్నారని నిర్వాహకులు తెల్పుచున్నారు.

చక్కని రాకీయ, సంగీత సమ్మేళనం కోట సభలు.

• • •

శ్రీ బ్రహ్మానందరెడ్డి 3 తేది ఉ. 9 గం.కు జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొందురు.

ఆనాటి సాయంత్రం 6 గం.కు కందుకూరు తాలూకా పెద్దపవనిలో హైస్కూలు వార్షికోత్సవానికిగూడా అధ్యక్షత వహింతురు.

వ్యవసాయ కళాశాల సంఘం

ఆంధ్రలో ద్వితీయ వ్యవసాయ కళాశాల నెలకొల్పుటలో, స్థల పరిశీలన కు నియమింపబడిన ప్రత్యేకసంఘంవారు 26 తేది నెల్లూరు విచ్చేసి; ఒక్క శాసనసభ్యుడు గాని, ప్రజా నాయకుడు గాని, రైతు గాని తమవద్దకు వచ్చి కళాశాలను నెల్లూరులో పెట్టమని నామ కార్థంగానైనా కోరనందుకు ఆశ్చర్యపడి, తమలోతాము సిగ్గు సిగ్గు అనుకొని వచ్చినదారిన పోయారట. ప్రజాపనస్యలన్నా, నెల్లూరు అభివృద్ధిఅన్నా మన ప్రజా ప్రతినిధులకు ఎంతటి ఆసక్తో, శ్రద్ధో తెలిసికొనుటకు ఇదొక సాదృశ్యం.

ఈ కమిటీవారు తమరాకను శాసనసభ్యులకు, మండల ప్రముఖులకు ముందుగా తెలియ చేశారట. అయితే యీకోటి పత్రికలవారికి మాత్రం తెలియదుకుంది!

అసలు ముఖ్యమైన యిలాంటి కార్యక్రమాలున్నపుడు ముందుగా పత్రికలలో ప్రకటించ గలిగితే అందరికి తెలిసి ఆసక్తిగలవారు పాల్గొనే అవకాశముంటుంది. కాని ఎందువల్లనో స్థానికాధికార్లకు యిది పట్టదు.

ఈవారంలో కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. డే రాకగూడా పత్రికలవారికిసరే, పెక్కుమంది ముఖ్యులకుసైతం తెలియదు. సమాజాభివృద్ధికి, పంచాయతీ పరిపాలనకు ప్రచారం అవసరంలేదనో, లేక అందరికి తెలియడం అనవసరమనో శ్రీ మల్లికార్జునరావుగారి జిల్లా పరిషత్తు కార్యాలయం అభిప్రాయపడుతున్నట్లున్నది!

నైతన్యంలో చివరనవచ్చే నెల్లూరుకు ఈ అధికార్ల సహకారంగూడా కొంగున్నది!

వెలిగండ్ల బి. డి. ఓ

వెలిగండ్ల బి.డి.ఓ. శ్రీ యం. శంకరయ్యగారిపై 'నీచమైన, అమానుషమైన' ఆరోపణలతో జరిగిన అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ, ఆ సమితి అధ్యక్షుడు ఒక ప్రకటన పంపారు. స్థలాభావం. మరువారం ప్రకటిస్తాము.

జి. కె. నాయుడు దుర్మరణం

నెల్లూరు హ్యాల్ ఇన్స్పెక్టరుగా పనిచేయుచు, కొద్దికాలంలో అనేక అక్రమ చర్యలకు సింహస్వప్నంగా పేరొందినవ్యక్తిగా నిర్వర్తించి కష్టనష్టాలకు గురియైన శ్రీ జి. కె. నాయుడు యీనెల 15 తేదీ తన స్వగ్రామమైన పందలూరుకు బస్సులో ప్రయాణం చేస్తూ, ప్రమాదవశాత్తు క్రిందపడి దుర్మరణం పాలయ్యాడట.

ఇలాంటి ఆఫీసరు మరణం పోలీస్‌శాఖకు తీరనిలోటు. వారియడు మరణానికి యీ గాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

అవి - ఇవి

రోటరీ క్లబ్

22 తేది జరిగిన సమావేశంలో నెల్లూరు రోటరీక్లబ్‌కు అధ్యక్షులుగా శ్రీ ఎస్.శంకర్; ఉపాధ్యక్షుడుగా శ్రీ వై. వెంకటేశ్వర్లు; కార్యదర్శిగా శ్రీ అబ్దుల్లాఖాన్; డైరెక్టర్లుగా శ్రీ రఘునాథశాస్త్రి, శ్రీ వై. రామమూర్తి; కోశాధికారిగా శ్రీ సి. సదాశివరావు; సార్జెంట్-ఎట్-ఆర్మ్సుగా శ్రీ సి. రామకృష్ణ ఎన్నికైనారు.

రూ 1000 ల విరాళం

ఆత్మకూరు పంచాయతీసమితి అధ్వర్యాన అనుమసముద్రంపేటలో నెలకొల్పబోవు ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి పార్లమెంటు సభ్యులు శ్రీ బెజవాడ లక్ష్మీనరసారెడ్డిగారు వెయ్యిరూపాయలు విరాళమిచ్చారట.

పార్లమెంటు సభ్యుడుగా తనకువచ్చే జీతాన్ని ఏదోఒక ధర్మకార్యానికి వినియోగిస్తాననే లక్ష్మీనరసారెడ్డిగారి వాగ్దానం నిల్వలోవున్నది. వెలిగండ్లలోటి వెనుకబడిన సమితి రెడ్డిగారిని అర్థించి ఆ సహాయాన్ని ఎందుకు పొందగూడదు?

మోహనమ్మ జయంతి

స్వర్గీయ అత్తివరపు మోహనమ్మ జన్మదిన సందర్భంలో, ఆమెపేరుతో నెల్లూరు నవాబుపేటలోవున్న ప్రాథమికోన్నత పాఠశాలవారు 28 తేది రాత్రి శ్రీ అత్తివరపు దశరథరామరెడ్డిగారింట వుత్సవోచితమైన విందు చేశారు. కౌన్సిలరు, స్కూలు నిర్వాహకుడు శ్రీ గుండాల బుజ్జయ్య, శ్రీ అత్తివరపు రామయ్యగారలు అతిథి స్వాగత మర్యాదలు జరిపారు.

సువర్ణ ఘంటాకంకణం

నెల్లూరు శ్రీ సాయిబాబా మందిరంలో యీనెలలోనొజరిగిన మహాభారతకథను పండితపామర రంజకంగా హృద్యముంగా కాలక్షేపంచేసిన భాగవతార్ శ్రీ బొమ్మరాజు శేషగిరిరావు 18 తేదీ సువర్ణ ఘంటాకంకణంతో ఘనంగా సన్మానింపబడ్డారు. అధ్యక్షతవహించిన శ్రీ శివరామయ్యపంతులుగారు యీ అపూర్వసన్మానం ఆనాడు దొరస్వామి అయ్యంగారుకు, ఈనాడు శేషగిరిరావుకు జరుగుతున్నదన్నారు. శ్రీయుతులు పండితారాధ్యుల సాంబమూర్తి, పరవస్తు శ్రీ రామకృష్ణయ్య, శ్రీ మరుపూరు కోదండరామరెడ్డి ప్రభృతులు భాగవతారుగారి కథాకథన నైపుణ్యమును వుగ్గడించారు. శ్రీ రామరాజుగడ్డ అర్హ్వనం, శ్రీ ఆకిలిఅయ్య ప్రార్థన, శ్రీ ఆర్. యల్. రెడ్డి మున్నగు ప్రముఖుల సదస్యత నాటి కార్యక్రమంలోని మరికొన్ని అంశాలు.

నెల్లూరు బజారు

పాత మొలగొలుకులు పు॥ 1.కి		460– 0–0
క్రొత్త మొలగొలుకులు	రూ.	362– 0–0
క్రొత్త జి. బి. నె. 24 కు		355– 0–0
మట్టిపిసరాలు		325– 0–0
యిర్రకోసర్లు		330– 0–0
ఈశ్వర్లు		295– 0–0
రాగులు		375– 0–0
జొన్నలు		420– 0–0
సజ్జలు		435– 0–0
ఉలవలు	తూము 1.కి	21– 0–0
పచ్చపెసలు	,,	21– 8–0
నల్లపెసలు	,,	24– 0–0
పిల్లిపెసర్లు	,,	18– 0–0
మినుములు	,,	32– 0–0
పాత మొ॥ బియ్యం 160 సే.		53– 0–0
కొత్త మొ॥ బియ్యం 166సే.		48–12–0

నెల్లూరు సినిమాలు

శేష్‌మహల్: మేరాఘర్–మేరెబచ్చె(హిందీ)

మ్యాటినీ: The Sinner

రంగమహల్: ఖార్యార్థ్రులు

నిరాయక: జబ్ (తెలుగు)

క్రౌత్తహాలు: హెర్క్యులెస్ (ఇంగ్లీషు)

విజయమహల్: హమ్ హిందూస్తానీ (హిందీ)

వెంకటేశ్వర: సీతారామకళ్యాణం

మ్యాటినీ: పాతాళభైరవి (హిందీ)

వాణి: విప్లవ వీరుడు

విజయలక్ష్మి: చెంచులరావెడేవు

నెల్లూరు స్టేషన్‌కు రెళ్ల రాక పోకలు

ఏప్రిల్ 1వ తేదినుండి రైళ్ల రాకపోకలలో చాలమార్పులు జరిగాయి. ఇంతకు పూర్వం పగలు నడిచేబండ్లు కొన్ని రాత్రివేళ నెల్లూరుస్టేషన్ చేరుతున్నవి. ఈ మార్పుల వల్ల ప్రయాణీకులకు కొంత అసౌకర్యం ఏర్పడుతున్నది. 1 తేది నుండి అమలుకువచ్చే రైళ్ల రాకపోకల వేళలను దిగువ యిస్తున్నాము.

బండిపేరు	ఉత్తరం పోయేవి			దక్షిణం పోయేవి		
		రాక	పోక		రాక	పోక
హౌరామెయిల్	రా.	12–22	12–25	రా.	1–33	1–38
ఢిల్లీ జనతా	రా.	1–26	1–41	ఉ.	6–40	6–45
గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్	మ.	3–01	3–03	ఉ.	8–42	8–44
డీలక్సు ఎక్స్‌ప్రెస్	రా.	7–42	7–44	ఉ.	6–18	6–20
మద్రాస్-వాల్తేర్ ప్యాసింజర్	రా.	10–28	10–33	రా.	3–51	4–06
పార్శిల్ ప్యాసింజర్	ఉ.	5–20	5–30	రా.	12–11	12–41
రేణిగుంట-విజయవాడ ప్యాసింజర్	మ.	2–43	2–53	మ.	3–50	4–05
గూడూరు-బిట్రగుంట లోకల్	సా.	6–43	6 53	ఉ.	8–12	8–22

డీలక్సు ఎక్స్‌ప్రెస్ సోమ, శుక్రవారములందు వారానికి రెండురోజులుమాత్రమే నడుచును

ఇంటిపన్నుల హెచ్చింపు

(మొదటి పేజీ తరువాయి)

తీర్మానించింది. వీటిని వ్యతిరేకిస్తూ పొరంపర్ధి, టవున్ లో హర్తాళ్ కూడా జరిగింది.

నెల్లూరు పెంపకం

నెల్లూరులో యిండ్లపన్నులు అధికం గానే గాదు, అక్రమంగాకూడా పెంచబడినవి. 1960 సంవత్సరపు భవనముల లీజు, రెంటు ఎవిక్షన్ కంట్రోలు చట్టంప్రకారం, భవనములు 5-4-44 ముందువున్నవి, తర్వాతవి అని; రెసిడెన్షియల్ (నివాసగృహాలు), నాన్ రెసిడెన్షియల్ (నివాసేతర గృహాలు) అని రెండు రకాలుగా విభజింపబడి, పన్ను పెంచదగిన గరిష్ట పరిమితి నిర్ణయించబడింది.

దానిప్రకారం నివాసగృహాలకు— 5-4-44 ముందున్న ఇండ్లలో రూ 37-8-0 ల లోపల వున్న వాటికి నూటికి 12½, 37-8-0 నుండి 75 రూపాయల వరకు నూటికి 18¾, 75 రూపాయల పైన వున్న వాటికి నూటికి 37½, 5-4-44 తర్వాత వాటికి 37-8-0 లోపల పన్నువుంటే నూటికి 37½; 37-8-0 నుండి 75 వరకు నూటికి 56¼, 75 రూపాయలపైన వున్న వాటికి నూటికి 75 రూపాయలు పెంచ దగిన గరిష్టపరిమితి.

అట్లనే నాన్ రెసిడెన్షియల్ యిండ్లకు 5-4-44 ముందువాటికి, రూ 75 ల లోపు పన్నువుంటే నూటికి 56¼; రూ 75 పైన వుండే వాటికి నూటికి 75; 5-4-44 తర్వాత వాటికి రూ 75 లకు లోపువుంటే నూటికి 75; రు 75కు పైన అయితే నూటికి 150 వంతులకు మించ కుండా పన్ను పెంచవచ్చును.

అంటే వీటినిబట్టి ఏ పరిస్థితుల్లోను పన్ను రెట్టింపుకంటే మించకూడదన్నమాట. కాని నెల్లూరులో ఏడురెట్లు పెంచబడిన యిండ్లు కూడా తక్కువ గాదు, స్టోన్ హౌస్ పేటలో పదిరెట్లుపెంచిన ఇల్లుకూడా వున్నదన్నారు. వివరం తెలియలేదు. నాలుగురెట్లు మొదలు 7 రెట్లవరకు పెంచబడిన యిండ్లే ఎక్కువ కనపిస్తున్నవి. రూ. 46-16 న. పై. వున్న యింటికి రూ. 292-73 లు; రూ. 30-78 లు వున్నయింటికి రూ. 131-78 లు (ఇది ఒక కౌన్సిలరుది); రూ. 1-53 లు వున్న యింటికి రూ. 11-61 లు; పన్ను అసలే లేని పూరి గొంకకు ఒకేసారి రూ. 27-38 లు విధించ బడినవి. ఈ విధింపు ఒక క్రమపద్ధతిలో జరుగ లేదు. ఒక యింటికి రూ. 3-56 లు వున్న పన్ను రూ. 4-37 కు పెంచబడింది. అంటే 81 న. పై. మాత్రం హెచ్చింపబడిందన్న మాట. ఈ విధంగా యీ పన్నుల సవరణలో అధికార్లు చిత్తమొచ్చినరీతిగా వ్యవహరించారా అనిపిస్తున్నది.

కౌన్సిల్ వ్యతిరేకత

ఈరోజు జరుగు సమావేశంలో అధికార పార్టీయే యీ పన్నులను వ్యతిరేకిస్తూ తీర్మానం ప్రతిపాదించబోతున్నది. 4-8-1959 తేది సామర్లకోట పంచాయతీ సంబంధించి ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి, న్యాయమూర్తి జగన్మోహనరెడ్డిగారలు ఇచ్చిన తీర్పుకు లోబడి యీ పన్నుల హెచ్చింపు జరుగునట్లు సవరింప చేయవలసింగిగా ప్రభుత్వాన్ని కోరుటకు వీరు నిర్ణయించారు. సవరింపబడిన స్పెషల్ పన్నుల డిమాండు నోటీసు యిచ్చిన 30 రోజులలోగా అప్పీలుకు అవకాశమున్నది. కౌన్సిల్ అధికారవర్గం యీ విషయంలో పోరపడకుండడం అభినందనీయం.

రాఘవయ్య ఖండన

ఈ పెంపకమన్యాయానికి, నిజానికి, క్రమానికి విరుద్ధమని, యిది దోపిడి అని, యీ హెచ్చుపన్నులను నిరసించుటకు 2-4-61 తేది సా. 6 గంటలకు తిప్పరాజువారి సత్రం వద్ద సభజరుగునని, పౌరులందరు పాల్గొనవలసిందని శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు ప్రకటిస్తున్నారు.

యువజన కాంగ్రెస్

30 తేది రాత్రి యువజన కాంగ్రెస్ ఆధ్వర్యాన,జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శ్రీ మన్నేపల్లి హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో, ఈ పన్నుల రివిజన్ అక్రమంగా, చట్టవిరుద్ధంగా వున్నదని శ్రీయుతులు వెనుబోలు సుబ్బయ్య, ఆర్. దివవెంగయ్య, యద్దలపల్లి వెంకటేశ్వర్లు, పుంజు వెంగళ్రాయశ్రేష్ఠి, ఎలిసెట్టి సుబ్బరాయులు, గండవరపు హనుమారెడ్డి, ఆనం వెంకటరెడ్డి, పుట్టా బలరామరెడ్డి, యల్. వి. కృష్ణారెడ్డి గారలు మాట్లాడారు.

ఈ అక్రమపన్నుల రివిజన్‌ను నిరసిస్తూ, దీన్ని ఉపసంహరించుకోవలసిందిగా ప్రభుత్వాన్నికోరుతూ, వీటికి నిరసనగా 3 తేది హర్తాళ్ జరుపవలసిందిగా పట్టణ ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ, ఈ విషయమై ఆందోళన చేయుటకు ఒక సిటిజన్స్ కమిటీని నియమిస్తూ సమావేశంలో తీర్మానించారు.

వ్యాపారసంఘం

పెంచిన పన్నుల రద్దువిషయమై తీసుకో దగు చర్యలనుగూర్చి ఆలోచించుటకు 3 తేది ఉ. 8 గంటలకు నెల్లూరుజిల్లా వ్యాపార సంఘ కార్యాలయంలో రేట్ పేయర్ల సమావేశం జరుగుతుందని తెలియచేస్తున్నారు.

గూడూరులో వ్యతిరేకత

గూడూరులోకూడా ఇండ్లపన్నుల హెచ్చింపు చట్టవిరుద్ధంగా, అక్రమంగా వున్నది. అయిదురెట్లకు మించికూడా జరిగింది. పూరిగుడిసెలుకూడా మినహాయింపబడలేదు. ఈ పెంపకం రీద మధ్యతరగతి ప్రజలలో తీవ్ర ఆందోళనను కల్గించింది. దీనికి నిరసనగా 29 తేది టవున్‌లో పూర్తిగా హర్తాళ్ జరిగింది. అంగళ్ళు, హోటళ్ళు, మైకా కంపెనీలు సైతం మూసివేయబడినవి. సాయంకాలం జనసంఘం ఆధ్వర్యాన, శ్రీ అనపల్లి సుబ్బరామరెడ్డి గారి అధ్యక్షతన జరిగిన రేట్ పేయర్ల సభలో శ్రీయుతులు టి. మోహన రంగం (తిరుపతి), ఇప్పా రామయ్యనాయుడు, ఆమూరి పద్మనాభం, కమ్మిటి వెంకట సుబ్బయ్య, వాకాటి రమణారెడ్డి గారలు ఈ పన్నులను వ్యతిరేకిస్తూ మాట్లాడారు. వాల్యుయేషన్ అధికారి విధించిన అధికపన్నులను నిలుపుదల చేయవలసిందిగా కోరుతూ తీర్మానించబడింది. అవసరమైతే కౌన్సిలర్లు రాజీనామా యిచ్చుటకు సిద్ధపడవలెనని కూడా హెచ్చరింపబడినారు.

30 తేది వైస్ ఛేర్మన్ శ్రీ సిద్దారెడ్డి వెంకట్రామరెడ్డి అధ్యక్షతనజరిగిన సమావేశంలో, పన్నుల పెంపకాన్ని నిరసిస్తూ, ప్రజలకు భారంకాకుండ వీటిని సవరించ వలసిందిగా కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించబడింది.

—మా. వి.

భీమవరం, పడారుపల్లె హత్యా నేరాలలో జీవిత ఖైదులు

కందుకూరు తాలూకా భీమవరం హరిజనుడు పంగగాని చిన్నయ్య 14-1-61 తేది తనభార్య వెంకటసుబ్బమ్మను హత్యచేశాడని గుడ్లూరు పోలీస్ స్టేషన్ చే ఆరోపింపబడిన నేరాన్ని జిల్లా సెషన్సుజడ్జి శ్రీ సి. మురహరిరావు విచారించి, ముద్దయి చిన్నయ్యకు యావజ్జీవఖైదువిధిస్తూ 25 తేది తీర్పుచెప్పారు.

ప్రాసిక్యూషన్ కేసు యిది:- చిన్నయ్యకు వెంకటసుబ్బమ్మతో పదేళ్ళక్రితం వివాహమైనది. ముగ్గురు సంతానం. ఈహత్యకు ఒక సంవత్సరంక్రితంనుండి ఆమెశీలాన్ని శంకిస్తూ, కడకు ఆమెను అంతమొందించ నిశ్చయించుకొని, 14-1-61 తేది సదరు వెంకటసుబ్బమ్మ పూరికి మైలుదూరంలో పొలంలో వుండగా, చిన్నయ్య బిచువా తీసుకొనిపోయి ఆమెను పిలిచి, పొడిచి, ఆమె క్రిందపడిపోయిన తర్వాత తలను మొండెంనుండి వేరుచేసి, మొండెమును అచ్చటే పారవేసి, తలతీసుకొని హరిజనవాడలోని తన యిల్లు చేరి, తన తండ్రితో తనభార్యను హత్యచేశానని అంగీకరించాడు. చిన్నయ్య, అతనితండ్రి యిచ్చిన రిపోర్టుమీద, గ్రామమునసబుపోయి ముద్దయిని, కత్తి వగైరాలను స్వాధీనంచేసుకొని, తర్వాత పోలీస్‌కు అప్పగించాడు. పై సందర్భాలనుబట్టి ముద్దయి తనభార్యను బుద్ధిపూర్వకంగానే హత్యచేసినట్లు తేలుతుంది. ఇం. పీ. కో. 302 సెక్షన్ క్రింద ముద్దయి శిక్షార్హుడు.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ పక్షంగా శ్రీ జి. సారంగపాణి, ముద్దయి తరఫు స్టేట్ బ్రీఫ్ గా శ్రీ సి. రామకృష్ణ వాదించారు.

పడారుపల్లె హత్యానేరం: ముద్దయికి జీవితఖైదు

7-1-61 తేది సాయంత్రం వెంకటరామ రెడ్డిని హత్యచేశాడని బొగ్గుల శేషురెడ్డిపై మోపబడిన నేరాన్ని జిల్లా సెషన్సుజడ్జి విచారించి, ముద్దయికి యావజ్జీవ జైలుశిక్ష విధిస్తూ 20 తేది తీర్పుచెప్పారు.

తన భార్యతో వెంకటరామరెడ్డికి అక్రమ సంబంధం కలదనే క్రోధంతో శేషురెడ్డి యీ హత్యకు పూనుకున్నాడని ప్రాసిక్యూషన్ వాదం.

వరిగొండ రేప్ కేసు

నెల్లూరుతాలూకా వరిగొండలో 22-4-60 తేది మధ్యాహ్నం పొలానికిపోతున్న హరిజన స్త్రీ బొడ్డు నరసమ్మను, పోలంరెడ్డి సుబ్బ రామరెడ్డి పట్టుకొని నిర్బంధంగా చెరిచి నాడని ముత్తుకూరు పోలీసు పెట్టిన కేసును జిల్లా సెషన్సు జడ్జి శ్రీ మురహరిరావుగారు విచారించి 14 తేది తీర్పుచెప్తూ, ముద్దయి నరసమ్మను చెరచినట్లు తగిన సాక్ష్యాధారం లేదని ప్రకటించారు.

నరసమ్మ తనను ముద్దయి నిర్బంధంగా చెరచినాడని మొదట ఫిర్యాదుచేసి, ఫస్ట్ ఎగ్జామినేషన్‌లో చెప్పి; సెషన్సు కోర్టులో క్రాస్ పరీక్షలోను, కోర్టువారి ప్రశ్నలకు తాను యిష్టపడే సదరు సుబ్బరామరెడ్డితో సంభోగానికి ఒప్పుకుంటానని పరస్పరవిరుద్ధంగా చెప్పినదానిని జడ్జి ప్రస్తావించి, నరసమ్మ ఉద్దేశ్యపూర్వకంగా తప్పుడు సాక్ష్యమిచ్చినదని, న్యాయదృష్ట్యా, ప్రమాణం చేసి అబద్ధం చెప్పే నేరాన్ని రూఢిపరచవలసివచ్చినందున, నరసమ్మను ప్రాసిక్యూషన్ చేయడం అవసరమని తాను భావిస్తున్నట్లు జడ్జిగారు తీర్పులో వుదహరించారు.

పై రెండు కేసులలో ముద్దయిల పక్షంగా శ్రీ సి. శ్రీనివాసులు, ప్రాసిక్యూషన్‌కు శ్రీ జి. సారంగపాణి వాదించారు.

మినగల్లు కేసు

మినగల్లు హత్యకేసు ముద్దయిలందరు 24 తేది జామీనుమీద విడుదలైనారు. సెషన్సులోకి వెళ్లకూడదనే జామీను వరకును పదలించ వలసిందిగా శ్రీ దొడ్ల లక్ష్మీనరసారెడ్డి గారు పెట్టుకున్న పిటీషన్‌ను కోవూరు జుడిషియల్ సెకండుక్లాసు మేజిస్ట్రేటు ప్రాసిక్యూట్ చేసినట్లు తెలుస్తున్నది.

—మా. వి.

కోర్టు వకాలతు ఫారములు

కోర్టు వకాలతు ఫారములు క్రింది చోట లభించును.

100 ఫారములు రూ. 2-50 న. పై.
,, (పేరుతో) 3-00

పన్ను తగ్గించుకొనుటకు అర్జీ

మునిసిపల్ రివిజన్ అప్లికేషన్ ఫారములు

ఫారము 1-కి రూ. 0-03 న. పై.

దొరకు చోట్లు:-

పద్మ ప్రింటర్సు - దండువారివీధి.

నెల్లూరుజిల్లా వ్యాపార సంఘము.

దేవాలయం పనికి

టెండర్లు కోరబడినవి

నెల్లూరుతాలూకా తోటపల్లి గ్రామంలో వేంచేసియుండు శ్రీ చెన్నకేశవస్వామివారి ఆలయ ప్రహరీగోడలు ఎత్తుచేయు పనికి 15-4-61 తేది శనివారం సాయంకాలం 3 గంటలవరకు సీల్డు టెండర్లు తీసుకొబడును. ఎస్టిమేటుమొత్తం రూ. 2300/- టెండరు డిపాజిట్టు 115/- మిగతవివరాలు నావల్ల తెలిసికొ వచ్చును.

—నాగారెడ్డి కోదండరామిరెడ్డి.
మేనేజింగ్ట్రస్టీ (మాచర్లవారిపాళెం)

"బాలనాగమ్మ" ప్రదర్శన హక్కు

కల్యాణశ్రీ గారిచే రచింపబడిన బాలనాగమ్మ లేక మాయలఫకీరు అను స్టేజినాటకము కాపీరైటు సర్వహక్కులు నేను కలిగియున్నాను. సదరు నాటకము ప్రదర్శనహక్కులు నెల్లూరు—చిత్తూరుజిల్లాలకు నెల్లూరు కోటి రాజారావు గారికి 1965 సం॥రం ఏప్రెల్ 9 తేదీవరకు ప్రాసియిచ్చియున్నాను. గనుక వారి లిఖితపూర్వకమైన అనుమతి పొందనిదే ఏ నటీనటులు గాని - ఏ సమాజము గాని - మరి యెవ్వరుగాని ప్రదర్శించరాదు. అతిక్రమించినవారు క్రిమినల్, సివిల్ చర్యలకు బద్ధులగుదురని తెలియజేయుచున్నాను.

—ఇట్లు, యస్. వి. సుబ్బారావు.

ఏజంటు కావాలి

ప్రసిద్ధి పొందిన డాక్టరు శర్మగారి తేలుమందు నెల్లూరు జిల్లాలో విక్రయించుటకు ఏజంట్లు కావాలి.

వివరాలకు:-

తేలుమందు డిపో

తణుకు (ప॥ గోదావరిజిల్లా)

ఏలూరు యెస్టేట్సు అబాలిషన్ ట్రిబ్యునల్ కోర్టులో

T. O. P. No. 45 of 1961.

జంపన వెంకటసుబ్బరాజు వగైరాలు - పాలెం - ఖండవిల్లి —పిటీషనర్లు.

జంపన వెంకటపతిరాజు వగైరాలు - పాలెం - ఖండవిల్లి —రెస్పాండెంట్లు.

పిటీషనర్ల తరపు వక్లికేషన్ నోటీసు:-

పిటీషనర్ల తాలూకు చినసింగ్రలోలను మెంఘాసా గ్రామము తా॥ గవర్నమెంటువారు డిపాజిట్టు చేసిన ఫైనలు కాంపెన్‌సేషన్ మొత్తములో పిటీషనర్లకు రావలసిన మొత్తం క్లయిం రికగ్నైజు చేయించమని పై నెంబరున పిటీషన్ దాఖలు చేసినారు. అందువిషయమై రెస్పాండెంట్సుకుగాని మరి యితరులకుగాని అభ్యంతరములున్న పై కోర్టులో 10-4-1961 తేదికి హాజరై మనవిచేసుకోవలెను.

—టి. విశ్వేశ్వరరావు,
పిటీషనర్ల అడ్వకేటు.

విజయవాడ డి॥ ము॥ కోర్టులో

O. S. No. 61 of 1960.

తిమ్మరుసన్న సాహేబు —వాది.

(1) కోనేరు వల్లయ్య (2) షేక్ పాద్షా మియాసాహెబు — పాలెం - విరుపమూరు పై నెంబరు 2వ ప్రతివాదికి నోటీసు నిమిత్తము 17-4-61 తేదికి వాయిదా వేయబడినది. ఆ రోజున పై కోర్టుకు హాజరై అభ్యంతరములున్న తెలియజేసుకోవలయును.

—యస్. వి. సుబ్బారావు - అడ్వకేటు.

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

కుష్ఠు బొల్లి
సర్వ మేహ పొడలకు
గ్యారంటీ చికిత్స
రెడ్డి & కో
శ్రీ కృష్ణాశ్రమం - (స్థాపితం 1920)
హెడ్ ఆఫీసు: గోపాలపురం, తూర్పు గోదావరిజిల్లా,
బ్రాంచి: కాపువీధి, నెల్లూరు

గూడూరు వార్తలు

*** మా విలేఖరి ***

కొండవల్లిపాడు వాగులో హరిజనుని శవం

గూడూరుకు 15 మైళ్ల దూరమునవుండు కొండవల్లిపాడు గ్రామ సమీపంలోని ఈదుల వాగులో 13 తేది ఒక హరిజనుని శవం కనుగొనబడినట్లు తెలుస్తున్నది. ఆనాడు ఇరువురు ఏవాదులు చేపలుపట్టుకొనుటకు ఆ వాగులో దిగగా, వారిచేతికి యీ శవం తగిలిందని, వారు దానిని బయటకు తీకారనికూడా తెలుస్తున్నది. ఈశవం మన్నెమూల హరిజనుడు ఎల్. పెంచలయ్య వురఫ్ చిన్నయ్యదని గుర్తించబడిందట. అతని వయస్సు షుమారు 60 సంవత్సరములు.

ఈ సందర్భంలో పోలీస్ అనుమానించిన మన్నెమూల వాస్తవ్యులు ఏ. అప్పాచారి, పి. కృష్ణయ్య అనువారలు పరారీలో వున్నారని తెలుస్తున్నది.

పోలీస్ డిప్టీ సూపరింటెండెంటు శ్రీ పి. సుందరరామరెడ్డి పర్యవేక్షణక్రింద గూడూరు రూరల్ పోలీసు దర్యాప్తుసాగిస్తున్నది.

వార్షికోత్సవం: అష్టావధానం

జిల్లా పరిషత్ హయ్యర్ సెకండరీ పాఠశాల వార్షికోత్సవం 12 తేది ఉదయం 8 నుండి రాత్రి 12 గంటలవరకు అనున్యూత కార్యక్రమాలతో వైభవోపేతంగా జరిగింది.

ఉదయం గూడూరు ఎలక్ట్రిసిటీ ఇంజనీరు శ్రీ కంభంపాటి రాధాకృష్ణమూర్తి పతాకావిష్కరణం గావించి, అష్టావధాన సభకు అధ్యక్షతవహించారు. శ్రీ యజ్ఞమూర్తి రామనాథశర్మ సరస్వతీ సమర్పణచేసి శాంతిపాఠంచెప్పారు. సాహిత్యరత్న మోచర్ల రామకృష్ణయ్యగారు సరస్వతీ ప్రార్థన గావించారు.

విద్వాన్ శ్రీ కడాల రామమూర్తిగారు అష్టావధాన కవితా ప్రదర్శనం చేశారు. శ్రీయుతులు మోచర్ల రామకృష్ణయ్య, అనకల్లి సుబ్బరామరెడ్డి, సుద్దేటి వీరసుబ్రహ్మణ్యం, నొగ్గ చినవెంకటసుబ్బయ్యశ్రేష్ఠి, మల్లెమాల సుందరరామరెడ్డి, జి. శేషేంద్రశర్మ, జి రామయ్య, బి. వెంకటరామమూర్తి గారిలను ఫలచందన తాంబూల పురస్సరంగా సత్కరించి, శ్రీ కె. సి. జయచంద్రశాస్త్రి, పృచ్ఛకులుగా పరించారు.

ఈ గోష్ఠికి పురప్రముఖులందరు విచ్చేసి రెండున్నరగంటలు అవిచ్ఛిన్నంగా ఈ విద్యావినోదాన్ని అనుభవించారు. దత్తపది, వర్ణన, నిషేధాక్షరి, సమస్య ఇత్యాది అంశములను శ్రీ రామమూర్తి ప్రశంసాపాత్రంగా నిర్వహించారు. శరద్రాత్రినిగూర్చి వారు చెప్పిన పద్యం:-

> శారద రాత్రు లుజ్జ్వలలసత్
> పూరితమూలు పిండిజల్లు పోలువున దెసలందు
> తోరముగ విర్సి విటులకు
> కాతియాగావించెనార! కవిశేషేంద్రా!

అవధానానంతరం శాస్త్రీయ కాలంపను పాఠశాల తరపున బహూకరిస్తూ, శ్రీ మాచిపర్తి కొండమాచార్యులు, హెడ్మాస్టరుగారి రసికతను, అవధానిగారి కవితా ప్రాగల్భ్యమును కొనియాడారు.

సాయంకాలం స్కూలు వార్షికోత్సవ సభకు శ్రీ డి. యస్. రెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ మోచర్ల రామకృష్ణయ్య విద్యార్థులు పితృవాక్య గౌరవము, సౌభ్రాత్రత్వము, వినయము, సౌజన్యము, పరోపకారిత, భూతదయ, కార్యదీక్ష, సచ్ఛీలము ఇత్యాది ఉత్తమగుణ సంపద నలవరచుకోవలెనని ఉద్బోధించారు.

ప్రధానోపాధ్యాయుడు శ్రీ మారం శంకరయ్యగారు నివేదిక సమర్పిస్తూ తనకు అన్నివిధాలా లభిస్తున్న అధ్యాపకుల సహకారాన్ని; పాఠశాలాభివృద్ధికి పరిషత్తువారు, పౌరులు యిస్తున్న ప్రోత్సాహాన్ని ప్రశంసించారు.

పారస్వరిక పరీక్షలలో నెగ్గిన విద్యార్థులకు మునిసిపల్ వైస్‌ఛైర్మన్ శ్రీ సిద్ధారెడ్డి వెంకట్రామరెడ్డి, ఆటలపోటీలలో గెలుపొందినవారికి శ్రీ యం. రామరాఘవరెడ్డిగారు బహుమతి ప్రదానం గావించారు.

ప్రదర్శనల నంతరం విద్యార్థినాయకుడు శ్రీ పొన్నలూరు వసంతకుమారరెడ్డి వందన సమర్పణం చేశారు.

రైలుక్రింద మరణం: బావిలో శవం

24తేది పెదపరియ, నాయుడుపేట మధ్య ఒక రైల్వేవంతెనవద్ద పనిచేస్తుండిన కె. చెంగయ్య అను కూలీని మద్రాసుకుపోవు కలకత్తా మెయిల్ ఢీకొట్టిందని, అతను నాయుడుపేట స్టేషనుకు చేరిన తర్వాత చనిపోయాడని తెలుస్తున్నది.

* * *

24 తేది నాయుడుపేటవద్ద ఒక గూడ్సుబండి పట్టాలు దప్పిందట. దీనివల్ల ఢిల్లీకిపోవు డీలక్సు ఎక్స్‌ప్రెస్ మూడుగంటలు ఆలస్యమైనది.

* * *

23 తేది గూడూరు కటకరాజువారి వీధి బావిలో వజ్రమ్మ అను 25 సంవత్సరాల స్త్రీ శవం తేలుతుండగా కనుగొనబడి. ఆత్మహత్యగా పంచాయతీదారచే నిర్ణయింపబడింది. ఆమెకు భర్త, సంతానంగూడా వున్నారు.

నగర జనసంఘం

గూడూరు నగర జనసంఘానికి, 19 తేది జరిగిన సర్వసభ్య సమావేశంలో, శ్రీ పొన్నలూరు శ్రీనివాసులురెడ్డిగారు అధ్యక్షులుగ; శ్రీ సిద్ధారెడ్డి వెంకట్రామరెడ్డిగారు ఉపాధ్యక్షులుగ; శ్రీ ఆర్. రాజారాం కార్యదర్శిగ; శ్రీ పేటేటి వెంకటరమణయ్య సహాయకార్యదర్శిగ; శ్రీ బొమ్మిరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు కోశాధికారిగా; మరొక 18 మంది సభ్యులతో నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది.

శాంతిసేవాసంఘం సేవ

5 తేది కత్తిపోటులకు గురియై హాస్పిటల్లో ప్రాణాపాయ స్థితిలోవున్న తండ్రీ కొడుకులు వి. కొరస్వామి, బుజ్జయ్యల కుటుంబ పోషణార్థం శాంతిసేవాసంఘమువారు 18 తేది వరకు రూ. 139-12-0 లు వసూలుచేసి యిచ్చారు.

శ్రీయుతులు జనపాల సుబ్బరామయ్య, మంగర వెంకటవరదరాజులు, గుంటపల్లి గోపాలయ్య, కోమటిగుంట వెంకటసుబ్బయ్య, పూల సుబ్బారావు, పసుపులేటి గోపాలయ్యగారలు పరిశ్రమించినయిూ సేవచేసిన శాంతిసేవాసంఘం సభ్యులు.

త్యాగరాజ ఆరాధన

స్థానిక ఆంధ్రీ మహిళామండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేయబడిన త్యాగరాజ ఆరాధనోత్సవాలను 19 తేది మునిసిపల్ ఛైర్మన్ శ్రీ పొన్నలూరు కోటారెడ్డిగారు ప్రారంభించారు.

సుప్రసిద్ధ రేడియో, సినిమా గాయని శ్రీమతి జి. వైదేహి, వి. సుబ్రహ్మణ్యం, యస్. సరోజినిగారలు మూడుగంటలపాటు కర్ణాటక సంగీతంతో శ్రోతలను రసమగ్నుల గావించారు.

మండలి కార్యదర్శి శ్రీమతి పి. యస్. లక్ష్మి వందన సమర్పణంతో ఆరాధనోత్సవాలు విజయవంతంగా ముగిసినవి.

గూడూరు తాలూకా రైతు మహాసభ

శ్రీ శ్రీనివాసులురెడ్డి విజ్ఞప్తి

గూడూరుతాలూకా రైతుమహాసభ కోట గ్రామములో 2-4-1961 తేది ఆదివారము మధ్యాహ్నం 2 గంటలనుండి జరుగును. ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు మహాసభను ప్రారంభించెదరు. శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు అధ్యక్షత వహించెదరు. ఇంకను అనేకమంది కాంగ్రెసు నాయకులు సభలో పాల్గొనెదరు. సభానంతరం రాత్రి 10-30 గంటలకు శ్రీమతి వైదేహి, శ్రీ మాధవపెద్ది సత్యం, శ్రీ పిఠాపురం నాగేశ్వరరావుగారల పాటకచ్చేరి యేర్పాటుచేయబడినది. అందరికి ఆహ్వానపత్రికలు పంపడము కష్టసాధ్యము. కాన యిదే ఆహ్వానముగ భావించి, గూడూరుతాలూకా రైతుసోదరులెల్లరు విచ్చేసి కార్యక్రమమును జయప్రదముచేయ ప్రార్థన. మహాసభలో నివేదికలు సమర్పించగోరు రైతుసోదరులు, నివేదిక ప్రతిని ఒకరోజు ముందుగా దయచేసి పంపప్రార్థన.

—నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి,
ఆహ్వానసంఘాధ్యక్షుడు.
గూడూరుతాలూకా రైతుమహాసభ—కోట

పంచాంగం

శుక్రమౌఢ్యమి

ఏప్రెల్ 7 తేదీనుండు 15 తేదీవరకు 9 రోజులు పశ్చిమదిశ శుక్రాస్తమయము. ఇందు శుభకార్యములు చేయరాదు.

ప్లవవర్ష విమర్శ

చైత్ర అసితపక్ష 14 రోజులు అస్తమ ఇట్లు చేసియుల ఉదాత్తబుద్ధియుండుట దుర్లభము.

ఏప్రెల్ తిథులు

1 శని	○ పూర్ణిమ	ఉ. 10— 2 గం.వ.
2 ఆది	కృష్ణపాడ్యమి	ఉ. 10—31 గం.వ.
3 సోమ	విదియ	ఉ. 10—35 గం.వ.
4 మంగళ	తదియ	ఉ. 10—11 గం.వ.
5 బుధ	చవితి	ఉ. 9—14 గం.వ.
6 గురు	పంచమి	ఉ. 7—51 గం.వ.
7 శుక్ర	షష్ఠి	ఉ. 6— 3 గం.వ.
	సప్తమి	రా. 3—40 గం.వ.

—విమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

జనవాణి

బియ్యం ధరలు

నెల్లూరులో బియ్యంధరలు అధికంగా పెరుగుతున్నాయి. పేదసాదలు బాధపడుతున్నారు. ప్రభుత్వం చౌకడిపోలు పెట్టడం అత్యవసరం. లేకుంటే ఆకలిబాధ లను అణచడం అసాధ్యం. వారంక్రిందట రివెన్యూబోర్డు మెంబరు గారు నెల్లూరుకు వచ్చినపుడు వారికి యీ సంగతి మనవిచేశాను. ఈరోజు ధరకు నేడు పాతబియ్యం 0–15–6

నెల్లూరు. —వెన్నెలకంటి రాఘవయ్య.

*

రాష్ట్రి కాంగ్రెస్ సామరస్యం

రాష్ట్ర కాంగ్రెస్‌లోని వర్గకలహాలు ఒక దారికి వచ్చి రాజీకుదిరిందన్న శుభవార్త కాంగ్రెసేతర పార్టీలను కొంతకలవరపరచినా ఆంధ్రప్రజలకు సంతోషం కలుగచేసింది.

అదిలో శ్రీ సంజీవయ్య, అల్లూరి నెల్లూరు పర్యటన అనంతరమే ప్రారంభమైన ఈ రభస రెండవదఫా వారి పర్యటనతో సరి సమాప్తంగావడం ఒకవిశేషం. ఈ రాజకీయ రభసలో ముఖ్యముగా నష్టపడిన శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, నల్లపరెడ్డిగారలకు తిరుగావారి పదవులువారికివ్వడం న్యాయం. ఇకమీదట ఇరుపక్షాలవారు వర్గతత్వాన్ని విడిచిపుచ్చి, గ్రామస్థాయివరకు ప్రాకివున్న యీ ముఠాతత్వాలను పరిరద్ది సంస్థ పటిష్టతకు దోహద మివ్వవలెను.

ఇరువర్గాలమధ్య సామరస్యం సాధించిన శ్రీ యం. వి. కృష్ణప్ప, రామరెడ్డి గారలకు ధన్యవాదములు.

కనిగిరి —వై. సంగయ్య, కనిగిరిమండల కాంగ్రెస్ అధ్యక్షుడు.

*

లోకల్ లైబ్రరీలలో ఉర్దూ పుస్తకాల కొరత

లోకల్ లైబ్రరీ అథారిటీవారి గ్రంథాలయాలు ప్రజలకు ఎంతో విజ్ఞానాన్ని అందిస్తున్నవి. నెల్లూరు జిల్లాలోకూడా దాదాపు 25 బ్రాంచి లైబ్రేరీలున్నవి. కాని ఒక్కదానిలోకూడా ఉర్దూపుస్తకాలు మచ్చుకైనా లేవు. ఆంధ్రరాష్ట్రంలో 15 లక్షల మంది ముస్లిములున్నారు. వీరిలో కూడ స్త్రీ పురుషులైన గోషాస్త్రీలలో ఎక్కువమందికి ఉర్దూతప్ప తెలుగురాదు. అలాంటివారి విజ్ఞానాభివృద్ధికికూడా యీ గ్రంథాలయాలు దోహదకారులు కావలెనన్నచో, ప్రతి లైబ్రరీలో కనీసం సంవైనా ఉర్దూపుస్తకా లుండుటవసరం. ప్రతిసంవత్సరం యిచ్చే ఇక్రిమెంటులో అన్ని పుస్తకాలతోపాటు వీటికీ అవకాశమివ్వవలెను.

కనిగిరి —షేక్ జిలాని

★★ పల్లెలు ★★

(5-వ పేజీ కొరవ)

చెప్తూ, హరిజనుల ఎడ యింకనూ నిరాదరణ ప్రదర్శితమవుతూనే వున్నదని విమర్శించారు.

శ్రీ గంగా రమణయ్య ప్రసంగిస్తూ, కాని ల్యూటీ రాకముందు, ఆవా పోస్టులను చూడ నందరు చాల అపోహ లుండినవని, ఇచ్చటి ఉన్న పటేలుగారలైనవని, రా ష్ట్రం లోని

పోస్టలు నిర్వాహకులందరు—పోస్టలు నిర్వాహకులు శ్రీ బాలకృష్ణారెడ్డివద్ద శిక్షణపొందడం అవసరమని సూచించారు.

శ్రీ జి. కృష్ణ, శ్రీ మారుతీరావు, రాష్ట్ర హరిజన సేవాసంఘ కార్యదర్శి శ్రీ పోటు రు నరసింహారావు, అక్కల అంజనేయులు గుప్త ప్రభృతులు బాలకృష్ణారెడ్డిగారి సేవను కొనియాడుతూ, మాతృవియోగాన్ని పొందిన వారికి, సానుభూతి తెలియజేశారు.

శ్రీ గుర్జాటి వీరసుబ్రహ్మణ్యం తాను రచించిన స్వాతంత్ర్య సమర గాథను, శ్రీ బాలకృష్ణారెడ్డికి బహూకరిస్తూ, సానుభూతి తెల్పారు.

శ్రీ బాలకృష్ణారెడ్డిగారిని యింతటి ప్రజా సేవకు ప్రోత్సహించిన సాధ్వి శ్రీమతి సీతమ్మ మరణానికి సానుభూతి తెల్పుతూ సభాధ్యక్షునిచే తీర్మానం ప్రతిపాదింపబడి, ఆమోదింపబడింది.

సభాప్రారంభంలో శ్రీ లింగారెడ్డి వెంకటరెడ్డిగారు బాలకృష్ణారెడ్డి తల్లి దండ్రుల పటములను ఆవిష్కరించారు. సభానంతరం శ్రీ బాలకృష్ణారెడ్డి అతిథులకు విందు చేశారు. —మా. వి.

చేజర్ల పోస్టుమాస్టరు

మాపోస్టాఫీసు ఇటీవల సబ్ ఆఫీసుగా మారింది. దాదాపు ౩౦ సంవత్సరాలపాటు స్వల్ప జీతంతో బ్రాంచి పోస్టుమాస్టరుగా పనిచేసి, దానిని అభివృద్ధికి తెచ్చిన శ్రీ గాథ పరుపుల శేషయ్యగారి సేవను యీ సందర్భంలో పేర్కొనడం మా ధర్మం.

—యం. వి. కృష్ణారావు.

అల్లూరు వార్షికోత్సవం

శ్రీ రామకృష్ణ హయ్యర్ సెకండరీ స్కూలు సారస్వతసంఘ వార్షికోత్సవము వార్షిక క్రీడోత్సవములు జరిగినవి. హెడ్మాస్టరు శ్రీ యం. నరసింహాచార్యులు పతాక వందనం స్వీకరించారు.

బాలురలో— వి. కృష్ణయ్య (సీనియర్సు), జి. ప్రభుదాస్ (జూనియర్సు), పి. సి. వెంకయ్య (సబ్ జూనియర్సు); బాలికలలో— డి. జాలియమ్మ (సీనియర్సు), ఎల్. ఆదిలక్ష్మి (జూనియర్సు), వై. సరస్వతమ్మ (సబ్ జూనియర్సు) ఛాంపియన్‌షిప్ బహుమతులను పొందిరి.

సారస్వతసంఘ వార్షికోత్సవానికి కలెక్టరు శ్రీ జి. వి. రామకృష్ణ అధ్యక్షత వహించారు. నెల్లూరు ట్రెయినింగ్ కాలేజి ప్రిన్సిపాలు శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు విజ్ఞానదాయకమైన మహోపన్యాసమిచ్చారు. కలెక్టరు బహుమతులు పంచారు. సంగీతపోటీలలో ప్రథమ బహుమతిని డి. పరంధామయ్య (అల్లూరు), ద్వితీయబహుమతిని రహంతుల్లా (బిట్రగుంట) పొందిరి. ఈ బహుమతులను, కోలింగుకప్పులను శ్రీ నూకలపాటి ఈశ్వర రెడ్డిగారిచ్చిరి. —ఓ. వి.

ఎస్. కె. డే

(5-వ పేజీ కొరవ)

ఈసభలో ప్రతినిధులు మెట్టా రాజ గోపాలరెడ్డి, కామిరెడ్డి దశరథరామిరెడ్డి, గుమ్మళ్ళ వీరయ్యచౌదరి, ముతుకూరు సుందర రామిరెడ్డి, తిరుమూరు కృష్ణారెడ్డి, కేటు వీరరాఘవరెడ్డి, మోపూరు రామిరెడ్డి గారలు పాల్గొన్నారు.

వీరందరుకూడా శ్రీ డే వేసిన ప్రశ్నలకు సూటిగా సమాధానాలివ్వలేదు గాని, ఆప్రశ్నలను దృష్టిలో పెట్టుకొని వారిచ్చిన జవాబుల సారాంశమిది:– సమితులలో తగాదాలులేవు. నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా జరుగుతున్నవి. అర్థిక వనరుల పంపకము, యేర్పాట్లు న్యాయంగా జరుగుతున్నవి. పంచాయతీ రాజ్యవతరణానంతరం పరిస్థితులలో భద్రతమైన మార్పువున్నది. బ్లాకుసిబ్బందిలో సాంకేతికమైనవారినితప్ప సగం తగ్గించివేయవచ్చు. బి. డి. ఓ. కు జీపు అనవసరం. క్రొత్తగా కుటీరపరిశ్రమలను నెలకొల్పబడులు. చేపలు, కోళ్ల పెంపకం గ్రామప్రజలకు అదనపు ఆదాయాన్ని చేకూర్చగలదు.

తర్వాత శ్రీ డే చిన్న చెరుకూరులో వివిధ సంస్థలను సందర్శించారు.

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య శ్రీ డే ని నెల్లూరు ట్రావెలర్సు బంగళాలో కలుసుకొని యీ పంచాయతీరాజ్య కార్యక్రమం ఆత్మవంచనని చెప్తూ అరగంటసేపు వాదించారు. ఈవిమర్శకు శ్రీ డే చిన్న చెరుకూరులో సమాధానం చెప్తూ, యిది ఆత్మవంచన కాదంటూ, ఆవిమర్శలోకూడా కొంత నిజంలేకపోలేదని అంగీకరించారు. —— —మా. వి.

ఇతరజిల్లాలు

(4-వ పేజీ కొరవ)

విజయవాడకు కృష్ణానది నుండి నీటిసరఫరా

విజయవాడ పాతబౌనుకు చెందిన పుర జనులు మాజీచైర్మన్ శ్రీ కాకరపర్తి భావనారాయణ అధ్యక్షతక్రింద సమావేశమై పట్టణ నీటిసరఫరా విషయమై చర్చించారు. ఈవిషయంలో ప్రభుత్వ వ్యతిరేకత, ఉన్న అధికారుల జాప్యంవల్ల అసంతృప్తిని వెల్లడిస్తూ, కృష్ణానదినుంచి సరాసరి పంపుల ద్వారా నీటిని సరఫరాచేసే పథకాన్ని, ఎన్నికలు జరగకముందే అమలుచేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఈవిషయంలోను, తత్సంబంధమైన విషయాలలో వ్యవహరించుటకు యీ సమావేశంలో ఒక శాశ్వతసంఘాన్ని ఏర్పాటు చేశారు.

అవనిగడ్డ సమితి అధ్యక్షునిపై అవిశ్వాస ప్రకటన

కృష్ణాజిల్లాలోని అవనిగడ్డ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ మండలి వెంకటస్వామిపై అవిశ్వాసతీర్మానాన్ని ఆమోదించింది. మొత్తం 34 మంది సభ్యులలో 8 మంది హాజరుకాలేదు. హాజరైనవారిలో 21 మంది అవిశ్వాసతీర్మానానికి అనుకూలంగా ఓటుచేశారు.

రాష్ట్రంలో ఉదయగిరిసమితి తర్వాత అధ్యక్షునిపై అవిశ్వాసం ప్రకటించిన రెండవ సమితి అవనిగడ్డే కాబోలు!

తిరుపతి నుండి ఎక్స్‌ప్రెస్ బస్సులు

తిరుపతి-విజయవాడ, తిరుపతి-కర్నూలుల మధ్య ఎక్స్‌ప్రెస్ బస్సులు నడుపాలని తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలసంఘం నిర్ణయించింది. రామేశ్వరంలో తిరుపతి దేవస్థానంతరపున సత్రం నిర్మించడానికీ, తిరుమలలోని బస్సుస్టాండును విస్తరింపజేయుటకు శ్రీ స్వామివారికి ఆనుమహాల్ మండపంలో అద్దాలమేడ నిర్మించ టానికికూడ నిర్ణయించింది.

యిండ్లప్లాట్లు అమ్మబడును

నెల్లూరు పోస్ట్ స్టేషనుకు దగ్గరగా వున్న రాఘవనగర్‌లోని 4 ఇండ్ల నివేశన ప్లాట్లు షుమారు 260 అంకణములు, విడిగాగాని - పూర్తిగాగాని,

నెల్లూరు బిట్ II గ్రామములోని మూలాపేట మిట్టకయ్య షుమారు యె 1–50 సెంట్లు, ఇంకా కొన్ని పొలములున్నూ విక్రయించబడును.

వివరములకు:-

ముచ్చాల సుబ్బరామిరెడ్డి,

కాపువీధి – నెల్లూరు

పిటా - అశోక

స్త్రీలపాలిటి వరప్రసాదిని

శ్వేతరక్త ప్రదరము - బుతుకూలలు - బుతుబద్ధము - నడుమునొప్పి - నిద్ర లేకుండుట - బలహీనము - మున్నగు గర్భాశయ వ్యాధుల పారగొట్టి టానిక్కుగా పనిచేయును.

6 ఔన్సుల సీసా రూ. 2–50

12 „ „ 4–50

సి. ఆర్. గోపాల్,

ట్రంకురోడ్డు—నెల్లూరు

కావలి సబ్ కోర్టులో

N. O. S. 235 of 53. E. P. 5 of 60.

పైడా సుశీలమ్మ --వాది.

కాళహస్తి రామనాథం —ప్రతివాది.

యీ క్రింద వివరించిన స్థిరసొత్తును 17–4–61 తేదిన పై కోర్టువద్ద బహిరంగమైన యేలము వేయబడును. పాటలు పెట్ట దలచుకొన్నవారు పెట్టవచ్చును. ఆఖరుపాట దారుమీద పాట తెగగొట్టబడును.

— ఆస్తి షెడ్యూలు —

నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు యిలాకా బుచ్చిరెడ్డిపాలెం సబ్ రిజిస్ట్రారులో చేరిన శాగిమానంబాపురం గ్రామములో:-

(1) నె. 16 రు, పట్టా సర్వే నె. 37 రు యె 10–80 ట్లు. ఇందులో పొంతరాతివాని.

(2) డిటో నె 8 రు పట్టా సర్వే నె 167 రు యె 0–81 ట్లు, నె 168 రు యె 0–27 ట్లులో సమిష్టిన యె 0–09 ట్లు.

(3) డిటో నె 8 రు పట్టా నె 202/1.A రు యె 0–07 ట్లు, నె 202/1.B రు యె 0–67 సెంట్లులో సమిష్టిన యె 0–7 2/5 ట్లు.

(4) డిటో నె 13 రు పట్టా నె 36/1.A రు యె 6–96 ట్లులో సమిష్టిన 1/6 భాగం యె 1–16 ట్లు.

(5) డిటో నె 22 రు పట్టా సర్వే నె 165 రు యె 0–88 ట్లులో సమిష్టిన 1/12 భాగం యె 0–7½ సెంట్లు.


(6) డిటో నె 45 రు పట్టా సర్వే నె 204/3 రు యె 0–59 ట్లలో సమిష్టిన యె 0–06 ట్లు.

కల్లు:- యె 12–26 సెంట్లు.

1 to 6 అయిటములు ఆత్తికల్లి సుందర రామిరెడ్డి గారికి 12–4–48 తేదిన వుంచబడిన రూ. 5000/- కు అనుమానం అసలు ఫాయిదాలకు లాబడి,

—సర్కారుపాట రూ. 10.000/- లు.

—యం. కృష్ణమూర్తి–వాదిఅడ్వకేటు.



పసిరికలు -
- కామెర్లు
భయపడపనిలేదు
★
డాక్టరు ఎ. రామయ్యంగారు,
రంగనాయకులపేట — నెల్లూరు.

రిటైర్డు ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీర్లు - సూపర్‌వైజర్లు కావాలి

నెల్లూరుజిల్లాలో దేవాదాయ సంస్థలలో అసిస్టెంటు ఇంజనీర్లు, సూపర్‌వైజర్ల ఉద్యోగాలకు రిటైర్డు ఎలక్ట్రికల్ ఇంజనీర్లు, సూపర్‌వైజర్లు కావాలి.

ఉద్యోగములు వలయువారు, నెల్లూరు హిందూ ధర్మాదాయ దేవాదాయ శాఖ అసిస్టెంటు కమీషనరు గారికి దరఖాస్తులు పంపుకోవలయును.

—కె. గోపాలన్ - అసిస్టెంట్ కమీషనరు

WANTED MEDICAL OFFICER

*

Panchayat Samithi Udayagiri, Nellore Dist.,

Applications are invited for the post of one Medical Officer on a scale of Rs. 180-7½-210-10-290-15-350 Plus usual allowance in the Local Fund Dispensary, Vinjamur, Panchayat Samithi Udayagiri, Nellore Dist. The selected candidate will be given immediate posting.

Minimum qualifications:-

He should possess L. M. P. or G. C. I. M. with training in forensic medicine for one year. Candidates with M. B. B. S. qualification if willing to work on the above scale of pay is preferred.

Age

30 years in case of scheduled castes and Scheduled tribes and 25 years in case of advanced communities.

The applications should be in the following form and they can be sent in the manuscript form.

(1) Name of the applicant (2) Father's Name (3) Native Place (4) Caste and Religion (5) Age (6) Qualifications (7) Any other useful information.

The last date for the receipt of applications is 15—4—1961 upto 5-00 p. m.

—P. V. SUBBAIAH,
Block Development Officer,
Udayagiri.

★ ఇదీ లోకవృత్తం ★

[3-వ పేజీ కొరవ]

ఇందులో సువర్ణయ్యను రష్యన్లు, బౌంయ్యను అమెరికన్లు, సౌఫణయ్యను ఉత్తర వియత్ నామ్ రాజ్యం (ఇదీ రష్యాకనుకూలం!) బలపరచేవారు. అయినప్పటికీ యిందరికీ కలిసి పెద్దరికం వహించేవాడు సవంగయ్యభూపాలుడు. లావోస్ ప్రభుత్వం లేక రాజ్యపీఠం అనే దానికి ఈ భూపాలుని పెద్దగా అమెరికన్లు, రష్యన్లు గుర్తించారు.

లావోస్ పొరుగున 'అరిషడ్వర్గ' మున్నది. ఉత్తరానగల ఉ. వియత్ నాం (ఎర్రటి కమ్యూనిస్టు రాజ్యం) దక్షిణానగల ద. వియత్ నాం హూదికి దూరదానికి మధ్యన ఒకచక్కనగల ఈసీమ అనువుగా వుంటుంది. కంబోడియా రాజ్యపు తాటస్థ్యానికి అనుకూలంగా తటస్థ లావోస్ వుంటుంది; అందువల్ల, ఈసీమలో కంబోడియాకు అమితమైనశ్రద్ధ. ఎర్రటివారికి బద్ధవిరోధియైన థాయ్‌లాండ్ సీమకు కమ్యూనిస్టుల వశమైన లావోస్ మహాప్రమాదకారి; అందువల్ల ఈ సీమలో ఆరాజ్యానికి శ్రద్ధ ఎక్కువ. థాయ్‌లాండుకుపైన బర్మా, క్రింద మలయా సీమలుగలవు. బర్మాది తటస్థపు నీతి. మలయా పాశ్చాత్య రాజ్యాలకు కొంత అనుకూలంగావుంటూ, ఎర్రటివారికి అతివిరోధంగానూ వుంటున్నది. ఇటీవల, బర్మా, మలయా, కంబోడియా కలిసి లావోస్ తటస్థతకు పూనుకోవలెననే సూచన వెల్వడగా అది అంగీకారయోగ్యంగాలేదు.

ఇంతవరకు, ఆరేండ్లలో, 31 కోట్ల డాలర్లను అమెరికా లావోస్‌లో వ్యయపరచింది; అనగా సాలుకు ఆసీమలోకలకు 26 డాలర్లను వెచ్చించినది; అనగా ఒక్కొక్కరికివచ్చే ఆదాయంలో సగభాగం ఈరూపేణా లభ్యమైనది.

ఎంతో ఖర్చుపెట్టినా అక్కడ అభివృద్ధి కష్టం. వ్యవసాయాన్ని శాస్త్రీయంగా చేసే విషయమై రైతులు ఉపన్యాసాలను వింటారు; కాని పనిపెంచి పంటను పెంచే శాస్త్రం వారికిగిట్టదు. పనితగ్గించే శాస్త్రమేదైనావుంటే వింటారు.

ఫ్రెంచివారుకూడా ఇక్కడకు వచ్చి వినోదప్రియులై రంగేలాజీవితం గడిపేవారు. వారికృషివలన దేశంలో 61 మంది బి. ఏ. లు తయారైనారు.

లావోస్ ప్రజలమొత్తం 40 లక్షలవుంది. అందులో సగంమంది ఖా జాతివారున్నారు. వీరు అక్కడి పురాణపురుషుల (స్త్రీల), దాసదాసీజనం. వీరిమీద పెత్తనం చలాయిస్తూ, మిగిలినవారు దొరికిందేదో తిని, మహానిర్లక్ష్యంగా కాలక్షేపం చేస్తారు.

లావోస్ రాకుమారులంతా ఫ్రెంచి విద్యాధికులు. సవంగయ్య భూపాలుడు కరేండ్ల బాలుడైవుండగా పారిస్ నగరానికి పంపబడెను. ఒక దశాబ్దం అక్కడ విద్యాభ్యాసమైనతర్వాత ఆరాకుమారుడు తిరిగిరాగా మాతృభాషను ఆయనకు నేర్పవలసివచ్చింది.

సవంగయ్య తనతండ్రిపద్ధతులనుకొన్నింటిని విసర్జించారు. మహల్‌నిండా పతీమణులను ప్రోగుచేసేపద్ధతిని మాన్పించారు. ఒక రాకుమార్తెను పెండ్లాడి, ఆమెవలన అయిదుగురు బిడ్డలను పొందినాడు. తండ్రికి చదువు సంస్కారం గిట్టవు. కొడుకు ప్రజలకు వ్యవసాయంలో, విజ్ఞానంలో, కళలలో అభ్యాసం కుదిర్చినాడు. కాని, కొంతకాలానికి అతనికి పీఠీయందు శ్రద్ధ తగ్గింది. ఇంతలో తండ్రి గతించెను; 1959 లో కొడుకు గద్దెనెక్కే సమయం వచ్చింది.

ఈ సమయంలోనే మరిద్దరు రాకుమారులు ఫ్రెంచిసీమనుంచి తిరిగివచ్చారు. ఇందులో ఒకరి పేరు సువర్ణయ్య (మన సువర్ణయ్యే), రెండవవాడు సౌఫణయ్య (లోగడనే ఇతని ప్రస్తావన జరిగింది) సువర్ణయ్య వయస్సు 59, సౌఫణయ్య వయస్సు 48. ఇద్దరు పారిస్‌లో సివిల్ ఇంజనీరింగ్ అభ్యసించి, మంచిమార్కులు తెచ్చుకున్నారు. సువర్ణయ్య దేశంలోని మామూలు రాజకీయాలలో పడినాడు. సౌఫణయ్య ఉత్తరదిక్కుకు ప్రయాణమై వెళ్ళినాడు. హానోయ్‌నగరంచేరి, ఒక వియత్ నాం కన్యను పరిణయమాడి, అక్కడ ఇండోచైనా విముక్తికై జరిగే పోరాటంలో పాల్గొని, గొరిల్లాయుద్ధంలో ప్రవీణుడైనాడు. లావోస్ సీమలోఉత్తరాన, ఉ. వియత్ నాం సాయంతో ఒక పెద్ద బృందాన్ని సిద్ధంచేశాడు.

ఫ్రెంచివారు ఇండోచైనాలో పెత్తనం విరమించుకొని వెళ్ళేటప్పుడు, లావోస్‌సీమను అట్లనే వదలివెళ్ళినారు. ఆ డ్యూటీని నెత్తిన వేసుకొని అమెరికన్లు లావోస్‌సీమకొరకుంచి మిలిటరీ నిర్మాణాన్ని ఏర్పాటు చేయవలెనని అమెరికన్లు తీర్మానించుకున్నారు. ఒక కంపెనీ ఆసీమనుసర్వేచేసి, సాలుకు రెండుకోట్లనలభై లక్షల డాలర్లకంటె అధికంగా అక్కడ వ్యయం చేయరాదని సూచించెను; కాని, అంతకు రెండుకోట్ల డాలర్లు ఆ సీమలోకి దొర్లినవి. ఇంతద్రవ్యంవచ్చినా దానిని సద్వినియోగంచేయడం ఆ సీమలోని ప్రభుత్వానికి జనానికి తెలియలేదు. అంతట, మధ్యవ్యక్తులు ప్రవేశించి దానిని అనేకవిధాల వినియోగం చేసుకున్నారు.

ఇదిట్లావుండగా, మెల్లిగా అన్నదమ్ములిద్దరు కొట్లాట మానుకొని రాజీపడినారు. సువర్ణయ్యతోపాటు సౌఫణయ్యకూడా సవంగయ్యభూపాలుని రాజ్యంలో చేరినారు. అమెరికన్లిచ్చే సాయాన్ని ప్లానింగ్‌మంత్రి అయిన సౌఫణయ్యద్వారా వ్యయంచేయవలసివచ్చింది. సౌఫణయ్యమీద సువర్ణయ్యకెప్పుడూ అనుమానం లేదు కాని కమ్యూనిస్టులతో సాంగత్యం గలిగిన సౌఫణయ్యమీద అమెరికన్లకు శంక పుట్టినమైనది.

అమెరికా వెంటనే సాయాన్ని ఆపుచేసింది; లావోస్‌లో 'ప్రభుత్వం' పడిపోయింది. అంతట రక్షణకమిటీ ఏర్పడింది. జనరల్ ఫౌమయ్య దానికి నాయకుడు. ఒకవైపున యీ కమిటీ పటాలాలు పాథేలావో దళాలను ముట్టడించి సౌఫణయ్యను ఖైదీగా తెచ్చినవి. దేశం రాజద్రోహం అన్నారు. 1960 లో ఎన్నికలు జరిగితే, రక్షణకమిటీ అభ్యర్థులు మెజారిటీలో నెగ్గినారు. ఈ ఎన్నికలలో కమిటీ పెద్దలు చేసిన విచిత్రకేళీపాలందరికీ తెలుసును. ఎట్లయితేనేం, ఎన్నికలలో విజయం సాధించారు.

కాని, ఒకానొకనాడు చల్లగా కట్టుబడివున్న పాథేలావో దళాలు కుటుంబసహితంగా, గోధనసహితంగా అవలకు దాటుకపోయినవి. చూస్తూ రెట్లా వూరకున్నారంట్రా అని ప్రశ్నిస్తే కావలిగాచే పటాలాలు 'ఇదంతా చిత్రంగా వుందండీ! ఎట్లా వెళ్ళిపోయినారండీ వాళ్లు?' అని జవాబిచ్చినవి! మరికొన్నాళ్లకు సౌఫణయ్యకూడా ఖైదునుంచి వెళ్ళిపోయినాడు; తనమీద కాపలావుండినవారిని తన బృందంలో చేర్చుకున్నాడు!

సౌఫణయ్య ఆ వైపునుంచి దమ్మీస్తా వుంటుండగా, రక్షణకమిటీవారు బృందంలో చీలికవచ్చింది. కాప్టెన్ కాంగ్లే ఇట్లనెను: 'ఈ కంపు, కుళ్లు ఏమిటి? లావోస్‌కోసం ప్రాణాలిస్తాంగాని ఈ అన్యాయమేమిటి? లావోస్ జనమే ఇందులో ఒకరొక్కరు చంపుకుంటున్నారు. విదేశీయులు నాటకాన్ని వీక్షిస్తున్నారు. ఒక్క విదేశీయుని ప్రాణం పోయిందా?' ఈ మాటలని, ఆయన వెనకటి సువర్ణయ్యే తన ప్రధాని అని ప్రకటించెను.

వెంటనే సౌఫణయ్యవచ్చి కాంగ్లేతో మంచిగామాట్లాడినాడు. అదిమొదలు కాంగ్లే, సౌఫణయ్య, ఉ. వియత్ నాం—వీరికి రష్యా సాయం— ఒకపక్షమైనారు. కంబోడియాలో సువర్ణయ్య 'ప్రధాని'గా వుండెను. లావోస్‌లో రక్షణకమిటీకాపతు జనరల్ ఫౌమయ్య అమెరికన్ల ఆశీర్వాదంతో కర్తలైరి. ఈగొడవంతా పోవలెనని కెన్నడీ-కృశ్చేవులు సంకల్పించినారు. రాకుమారులందరి మన్ననకు పాత్రుడైన సవంగయ్య భూపాలుని ఇద్దరు గుర్తించినారు. సువర్ణయ్య స్థానాన్ని ఇద్దరూ గుర్తించినారు. ఇటు ఫౌమయ్య, సువర్ణయ్య కంబోడియాలో సద్భావంతో సంప్రదించుకున్నారు. ఆ తర్వాత సువర్ణయ్య వచ్చి నెహ్రూజీతో మాట్లాడి, కృశ్చేవ్‌తో మాట్లాడివస్తానని వెళ్ళినాడు. కెన్నడీ ఇదివరకే తన లావోస్‌నీతిని క్రూశ్చేవుకు తెలియచేసెను; నెహ్రూకుకూడా ఆయన దానిని తెలియచేసి, ఆ కృషిని జయప్రదంగా కొనసాగించేనిమిత్తం తన 'లోకసంచారి'ని, విదేశాంగమంత్రిని ఆయినవద్దకు పంపుటకు సన్నద్ధుడైనాడు.

కెన్నడీ పక్షాన తాంప్సన్ మహాశయుడు కృశ్చేవుకు తెలియచేసిన అమెరికా లావోస్ నీతిలోని ముఖ్యాంశములను వినండి.

(1) అయిదేండ్లుగా లావోస్‌లో సైనిక శిక్షణవుండిన అమెరికా దళాలు పూర్తిగా ఆసీమనుండి తరలిపోగలవు. (2) ఉభయులకు (రష్యన్లకు—అమెరికన్లకు) అంగీకారమైన పద్ధతులప్రకారం ఏర్పాటైన అంతర్జాతీయ సంస్థద్వారానే లావోస్‌సీమకు సాయం వెలుపలనుంచి అందగలదు. ఈ సాయం కమ్యూనిస్టు సాంగత్యంగలవారి అధీనంలోవున్న ప్రాంతాలకుకూడా చెందుతుంది; దానికొక్కటే షరతు: జాతీయంగా ఎన్నికైన ప్రభుత్వపు అధికారాన్ని అప్రాంతాలు అంగీకరించి, మిగిలిన ప్రాంతాలతోబాటు దేశంలో అవి కలిసిపోవలెను. (3) చిత్తశుద్ధిగా లావోస్‌సీమ తాటస్థ్యాన్ని మన్నించి, ఆదరించునట్లు అమెరికా బహిరంగప్రకటన చేయగలదు.

పై పథకాన్ని అనుసరించి, బ్రిటిష్‌సీమ పక్షాన రష్యాకు నిర్మాణాత్మకంగా లావోస్ విషయమై కొన్ని సూచనలు చేయబడినవి. ఆకృషి ఫలించవచ్చునని మన ప్రధాని ఆశిస్తున్నారు.

కెన్నడీ లావోస్ నీతిపథకం ఉత్తమమైనది; నిర్దుష్టమైనది. దానిని త్రోసివేయవలసిన అవసరంలేక అవకాశం రష్యాకుండబోదని ఆశింతాం.

అబ్రహాంలింకన్ తర్వాత విల్సన్ ప్రెసిడెంట్ విల్సన్ అనిపించుకున్నారు. పిమ్మట ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ ఆ శిఖరాన్ని అందుకున్నారు. ఆ శిఖరాన్ని మించిన శిఖరాన్ని అందుకునే ధోరణిలో కెన్నడీ పథ నడిపిస్తున్నారు. శాంతికిరోటే మానవకోటి అంజలి ఘటిస్తున్నది.

• • •

కాంగో, ద. ఆఫ్రికా, అల్జీరియా సమస్యలపై గతవారం మరికొంత గ్రంథంనడిచింది. వచ్చేవారం అవన్నీ విపులంగా చర్చింతాం.

ఈవారంలో మనదేశం

[3-వ పేజీ తరువాయి]

జనాభా పెరుగుదల ప్రణాళికాశక్తి లాభించినదానికంటే ఎక్కువే తేలుతుంది. ఇది ప్రభుత్వంమీద కొత్తభారాన్ని, ఇతోధిక బాధ్యతలను మోపుతున్నది. ఈ పరిస్థితిని అందరూ ధైర్యంగా ఎదుర్కొనక తప్పదు.

ఒరిస్సా ఎన్నికలు

ఒరిస్సారాష్ట్రంలో వచ్చేజూన్ నెలలోనే మధ్యంతర ఎన్నికలు జరిపి, జులై 1వ తేది నాటికి క్రొత్త మంత్రివర్గంచేత పదవీ స్వీకారం చేయించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షించతగినది. మధ్యకాలంలో రెండు నెలల్లో రాష్ట్రంలో మొత్తంమీద ఎన్నికల ఏర్పాట్లన్నీ జరపడం సాధ్యమా అనే అనుమానం వుండేవని గాని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ యిచ్చిన హామీదృష్ట్యా, జూన్‌లో జరుపవచ్చునని తేలింది. జూన్‌లో ఎన్నికలు జరుపడాన్ని ఒరిస్సాలోని కాంగ్రెసేతర ప్రతిపక్షాలు వ్యతిరేకించినప్పటికీ దాని కంత ప్రాధాన్యం యివ్వనక్కరలేదు. పిరాయింపులతో జూలైదాకా ఎన్నికలు జరపాలని కోరుకునే వారెవరు? ప్రెసిడెంటు పాలన నానికి రాష్ట్రపతి పాలనగడువు తీరిపోతుంది. కాబట్టి దానిని పొడిగించడానికి పార్లమెంటును యింకోసారి సమావేశపరచవలసిన అవసరం లేకుండా జూన్‌లోనే ఎన్నికలు జరిపించడం ఉత్తమం. తృతీయప్రణాళిక ప్రారంభం కానున్నది కాబట్టి దానికి ప్రజల సహకారం సమకూర్చవలసిన అవసరం దృష్ట్యా ప్రజాప్రభుత్వం పరిపాలనాబాధ్యత వహించడం యెంతైనా అవసరం. పెంటనే ఎన్నికలు జరిపితే నష్టం మారు అసెంబ్లీస్థానాలను కాంగ్రెసు దక్కించుకుంటుందేమోనని ప్రతిపక్షాల అభ్యంతరమైతే, ఒరిస్సాలో త్వరగా ఎన్నికలు జరిపించుటను వ్యతిరేకించడానికి ప్రబలమైన కారణాలేవి కనుపించడంలేదు.

ఎన్నికల సన్నాహాలు

1962 లో జరుగబొయ్యే జనరల్ యెన్నికలకుగూడ సన్నాహాలు కాగానే జరుగుతున్నాయి. రాజకీయపక్షాల సన్నాహాలకు సంబంధించి ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించడానికి, నిర్వహించడానికి కాంగ్రెసు కేంద్ర ఎన్నికలసంఘం అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ యస్. కె. పాటిల్, శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి గార్లతో ఒక త్రిసభ్య సంఘాన్ని నియమించింది. పార్టీయెన్నికల ప్రణాళికకి శ్రీ యు. యన్. ధేబర్ ఇన్ చార్జిగా నియమింపబడ్డారు. కాంగ్రెస్ అభ్యర్థుల సెలక్షన్ విషయంలో రాష్ట్రకాంగ్రెసు సంఘాలకు సలహాలిచ్చే నిమిత్తం, 30 మంది పరిశీలకుల నియమించబడబోతున్నారు. ప్రతి రాష్ట్రానికి ఇద్దరు పరిశీలకులు వెడతారట. బహుశా ఒరిస్సాలోనే త్వరలో ప్రారంభం మయ్యే ఎన్నికల సన్నాహాలు, ప్రణాళిక జనరల్ యెన్నికలు ముగిసేవరకు ఆగేట్లులేదు.

కాంగ్రెసును దెబ్బతీయ్యడానికి ప్రతిపక్షాలు కూడ ఎన్నికల సన్నాహాలలో ఏమంత వెనుకంజవేయడంలేదు. ఆ విషయంలో ఏది నీతి నియమాలనుకూడ పాటించడంలేదు. కులతత్వం సంకుచితవిధానంగల ప్రబుద్ధులన్ని పక్షంగాలో ఇటు కమ్యూనిస్టులూ, అటు స్వతంత్రపార్టీ వారూ కుదుర్చుకుంటున్న ఎన్నికల పొత్తులు కేవలం పిరాయింపుగా అవకాశవాదంగా వుంటున్నవి. కాంగ్రెసును ఓడించు ఉద్దేశ్యంతో స్వతంత్రపార్టీ దేశంలోని అభివృద్ధి నిరోధక శక్తులన్నింటినీ సంఘటితపరచడం దేశ క్షేమానికి దోహదకరంకాదు. ప్రతిపక్షాలు, కాంగ్రెసుమీద గ్రుడ్డి ద్వేషాన్ని విస్మరించి, తమ రాజకీయ కార్యక్రమంవైపు ఓటర్లను ఆకర్షించే ప్రయత్నంచేయడం మంచిది.

ఆంధ్ర శాసనసభ

(4-వ పేజీ తరువాయి)

ఈవారం పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి, రవాణాలు, ఇరిగేషన్, సివిల్ సప్లయ్స్, ఎక్సయిజ్ శాఖల పద్దులు శాసనసభ ఆమోదం పొందాయి. ఇతరశాఖల కంటే పబ్లిక్ వర్క్సు శాఖ పద్దుమీద చర్చలలోనే ఎక్కువమంది సభ్యులు పాల్గొన్నారు. నాగార్జునసాగరం, శ్రీశైలం, పోచంపాడు వంటి పెద్ద ప్రాజెక్టులు పెండింగులోని ఆయాకాపసభ్యుల నియోజక వర్గాలలోని చెరువుల అభివృద్ధి, నాగుల వంతెలపై ప్రాజెక్టుల నిర్మాణంవంటి కోర్కెలన్నో శాసనసభాభవన ప్రాంగణంలో ప్రతిధ్వనించాయి.

మూడవ ప్రణాళికాకాలంలో రాష్ట్రంలో పెద్దరోడ్ల నిర్మాణానికి 625 లక్షలు ఖర్చు చేస్తామని; స్థానికసంస్థల ఆధీనంలోని పెద్ద రోడ్లను క్రమేణా ప్రభుత్వం తీసుకుంటుందని పబ్లిక్ వర్క్సుశాఖ పద్దును అసెంబ్లీలో ప్రతిపాదిస్తూ మంత్రి శ్రీ అల్లూరి ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ – వాల్తేరు, హైదరాబాద్ – వరంగల్లు, హైదరాబాద్ – కర్నూలు మార్గాలలో విద్యుచ్ఛక్తిరైళ్లు నడపాలని కేంద్రానికి ఆంధ్రప్రభుత్వం సూచించినట్లు శ్రీ అల్లూరి తెలియజేశారు. రాష్ట్రంలో విద్యుత్ పథకాల విస్తరణ కార్యక్రమం సంతృప్తికరంగా సాగుతున్నదనిచెప్తూ, ఆంధ్రప్రదేశ్‌లోని విద్యుత్కేంద్రాలన్నింటిని కలిపి ఒకే కేంద్రీకృత విద్యుత్ సరఫరా సంస్థ (గ్రిడ్) ను మూడవ ప్రణాళికాకాలంలో యేర్పాటుచేస్తామని మంత్రి శ్రీ అల్లూరి అన్నారు. వరదనివారణ, ఇరిగేషన్ పథకాల నిర్మాణంవల్ల 5 లక్షల 21 వేల ఎకరాలు సాగు కాగలవనీ, వచ్చే ఆయిదేళ్లలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 45 కోట్లు కేటాయించబడ్డవనీ, ఈ ఏడాదిలో మైనర్ యిరిగేషన్ పథకాలకు $12\frac{1}{2}$ కోట్లు ఖర్చుపెడతామని ఇరిగేషన్‌మంత్రి చెప్పారు. తృతీయ ప్రణాళిక మొదటి సంవత్సరంలో తొమ్మిది ఇరిగేషన్ పథకాలు ప్రారంభిస్తామనిచెప్తూ, ఆందులో రైతుల విరాళాలతో నిర్మించే కాపలికాల్వ పథకంకూడ వుందని వెల్లడించారు.

నదీజలాల వివాదం

1951 నదీజలాల ఒప్పందాన్ని సవరించడానికి ఆంధ్రప్రభుత్వం ఆమోదించగలదని ఒక బొంబయి ఆంగ్ల దినపత్రిక ప్రకటించిన వార్త అసెంబ్లీలో ప్రస్తావనకురాగా, దానిని ఖండిస్తూ 1951 ఒడంబడికకు వ్యతిరేకంగా ఎలాంటి చర్యలను తీసుకోవాలనుకోవడం అని ఆంధ్రప్రభుత్వం స్పష్టమైనదని పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు స్పష్టంచేశారు.

మంత్రిత్వశాఖలకు సలహాసంఘాలు

ప్రతి మంత్రిత్వశాఖకు శాసనసభ్యులతో కూడిన సలహా సంఘాలను ఏర్పాటుచేయాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శాసనసభలో ప్రకటించారు. ఈ సలహాసంఘాలు దైనందిన పాలనా వ్యవహారాలలో జోక్యంచేసుకోబోవనీ, సాధారణంగా విధానాలను రూపొందించే విషయాలలో మాత్రమే మంత్రిత్వ శాఖలకు సలహాలను యివ్వగలవని ఆర్థికశాఖామాత్యులు వివరించారు.

గోల్డ్ రవాణా కార్పొరేషన్‌నుగురించి, విశాఖపట్టణం రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీ లైసెన్సు ఫ్యాక్టరీలంపెనీకియివ్వడంగురించి శాసనసభలో తీవ్రవిమర్శలు చెలరేగాయి. కార్పొరేషన్ల నిర్వాకాలను ప్రభుత్వం శాసనసభకు సమర్పించి పర్యంత్రణాయం తెలియాలని శ్రీ ఏ. కాశీశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు.

వార్తలు - వ్యాఖ్యలు

(2-వ పేజీ తరువాయి)

సహాయపడితే, భూమి యిచ్చినందుకు ప్రభుత్వానికి, పుచ్చుకున్నందుకు పేదలకు సార్థకమంటుంది.

బంజరు భూములు పొందుటకు ఒక్క హరిజనులే అర్హులనేవాదం ఏమాత్రం సమంజసంగా కనపించదు. వ్యవసాయమే వృత్తిగా కలిగిన భూములులేని పేదవారిలో హరిజను లెంతమందివున్నారో, యితరులూ అంతగా వున్నారు. ఇలాంటి విషయాల్లో పేదరికాన్ని బట్టి సహాయం జరగాలగాని, కులాన్నిబట్టి గాదు. కులం అర్హతగా సహాయం జరగడం రాజ్యాంగ విరుద్ధం గాకుండాపోదు. అలాంటి విచక్షణకు ప్రభుత్వం పూనుకున్నపుడు పవన్నులైన పేదవారిలో ఆశాంతి కలుగగలదు. విద్య విషయంలో కులంగాకుండ ఆర్థిక ప్రధానంగా పరిగణిస్తున్నది కేంద్రప్రభుత్వం. అలాంటి సమదృష్టమైన విధానాన్నే రాష్ట్ర ప్రభుత్వం యీ విషయంలోగూడా అనుసరించడం న్యాయం.

* * *

గ్రామోద్యోగుల వారసత్వపు హక్కుకు సంబంధించి సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పును గూర్చి ఆంధ్రప్రభుత్వ పరిశీలన పూర్తిగాలేదుగాని; భారతీయన గ్రామోద్యోగాల నియామకంమాత్రం కోర్టుతీర్పుకు అనుగుణంగా గావించమని వుత్తరువు జేయడం జరిగింది. పరిశీలనానంతరంగూడా ప్రభుత్వం వారసత్వహక్కు పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోబోదని యీ వుత్తరువువల్ల స్పష్టమవుతున్నది. రెవిన్యూమంత్రి శ్రీ రంగారెడ్డిగారు గ్రామోద్యోగుల యీ హక్కుకట్ల యెంతో సానుభూతితో మాట్లాడారు. ఆ హక్కును రద్దుచేసినప్పుడు వారికి పరిహారమివ్వవలసి వస్తుందనికూడా చెప్పారు. కాని ఆచరణలో మాత్రం ఆ సానుభూతి కనుపించుటలేదు. దీనినిబట్టి ప్రభుత్వపరిశీలన వారసత్వహక్కు కొనసాగింపును గాదని, పరిహారం చెల్లింపువంటి సమస్యలనుండి తప్పించుకొనుటకు, ప్రత్యామ్నాయ యేర్పాట్లకని భావించవలసివస్తున్నది.

సుప్రీంకోర్టు తీర్పుమూలంగా దాదాపు 50 వేల గ్రామోద్యోగుల కుటుంబాలు నష్టపడడం జరుగుతుంది. తమకు సంక్రమించిన ఈ నిశ్చిత్వమునుండి రక్షణపొందుటకు రాష్ట్రంలోని గ్రామోద్యోగులు సుసంఘటితంగా, శాంతియుతంగా, తీవ్ర ఆందోళన చేయనిదే, తగినసహాయం జరగడం అసంభవం. తగిన ఆందోళనచేసేవరకు ప్రభుత్వమూ ఏమీ చేయజాలదనేది గమనించదగినదికూడా అవసరం.

ఒంగోలు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 312 of 1954.

చింతా లక్ష్మమ్మ W/o పుల్లారెడ్డి — వాది.

(1) చింతా కోటిరెడ్డి (died) (2) యీ. శ్రీరాములు (3) యీ. వెంకటేశ్వర్లు (Sons of Ramachandrareddi — ప్రతివాదులు.

వాది తరపున
యాలము కావలసిన స్థిరాస్తి వివరం:.

(1) గుంటూరు జిల్లా, ఒంగోలు సబ్ రిజిస్ట్రులో చేరిన యేడుగుండ్లపాడు గ్రామంలోని ప్రతివాదులకు హక్కు భుక్తములు గల స్థిరాస్తికి హద్దులు:. నెం 15 రు పట్టా సర్వే నెం 211 రు యకరం 4–66 టలలో యకరం 1–20 టు [తూ] వల్లంరెడ్డి కోటిరెడ్డిభూమి [ద] దండు వెంకటసుబ్బారెడ్డి వగైరాభూమి [ప – ఉ] డొంక. యీలోని యకరం 1–20 టు క్రయం....

(2) నెం 1783 రు పట్టా సర్వే నెం 150/3-A యకరం 105–02 టలలో యకరం 3–12 టకు హద్దులు:. [తూ] దండు చెంచిరెడ్డిభూమి [ద] మండవ నారాయణస్వామిభూమి [ప] మండవ వెంకటేశ్వరరావు వగైరాభూమి [ఉ] దండు చెంచిరెడ్డిభూమి. యీలోని యకరం 3–12 టు క్రయం....

(3) నెం 2524 రు పట్టా సర్వే నెం 169/4 రు యకరం 9–15 టలలో యకరం 1–66 టకు హద్దులు:. [తూ] దండు పిచ్చిరెడ్డిభూమి [ద] చింతా రామిరెడ్డి భూమి [ప] మంచాల జాలిరెడ్డి [ఉ] వల్లమల్లి వెంకటనరసమ్మ భూమి. యీలోని యకరం 1–66 టు. క్రయం....

(4) నెం. 13 రు పట్టా సర్వే నెం. 46 రు యకరం 18–54 టలలో యకరం 2–00 టుకు హద్దులు:. [తూ] కంకణాలజాలిరెడ్డివగైరాభూమి [ద] నోటూరి సుబ్బయ్యభూమి [ప] చింతా నారపరెడ్డి భూమి [ఉ] దండు చెంచిరెడ్డి వగైరా భూమి. యీ హద్దులలోని యకరం 2–00 టు. క్రయం....

(5) నెం. 146 రు పట్టా సర్వే నెం. 142 రు, యకరం 7–24 టలలో యకరం 2–74 టుకు హద్దులు:. [తూ] సర్వే నెం 150/3-A రు భూమి [ద] చింతా రామిరెడ్డి వగైరాభూమి [ప] డొంక [ఉ] మాదిగవారి యీనాం. యీలోని యకరం 2–74 సెంట్లు క్రయం....

(6) నెం 71 రు పట్టా సర్వే నెం 76 రు యకరం 6–56 సెంట్లలో యకరం 4–50 టకు హద్దులు:. [తూ] యేడుగుండ్లపాటి రామమ్మ భూమి [ద] డొంక [ప] బత్తుల కోటిరెడ్డిభూమి కొంతవరకు - దండు వెంకటసుబ్బయ్య భూమి కొంతవరకు [ఉ] చాకలివారి యీనాం. యీలోని యకరం 4–50 సెంట్లు క్రయం....

(7) నెం. 2933 రు పట్టా సర్వే నెం. 63 రు యకరం 29–01 టలలో యకరం 0–85 టకు హద్దులు:. [తూ] దండు చెంచిరెడ్డి వగైరాల భూమి [ద] మేడూరి చలపతి భూమి [ప] బత్తుల కోటిరెడ్డిభూమి [ఉ] మంచాల జాలిరెడ్డి భూమి. యీలోని యకరం 0–85 టు క్రయం....

(8) కాపురముచేయు యింటికి హద్దులు:. [తూ] చింతా వెంకటసుబ్బారెడ్డి–సింగారెడ్డి గార్ల యిల్లు [ద] బజారు [ప] ఉమ్మడి ఆవరణ [ఉ] మంచాల జాలిరెడ్డిగారి యిల్లు–స్థలం. యీలోని 4 గదులు పెంకుటింటిల్లున్నూ, 20 గదుల వాకిటస్థలము, తలుపులు, ద్వారబంధములు, పైకప్పుసామానులు క్రయం....

(9) డిటో గ్రామం యకరం 0–39 టు భూమికి హద్దులు:- [తూ] దండు శేషారామిరెడ్డిభూమి [ద] కంకణాల జాలిరెడ్డి విక్రయించుకున్న భూమి [ఉ] దండు మిరాజారెడ్డిభూమి. యీలోని 4 గదుల కొట్టాం, పైకప్పుసామానులు క్రయం....

వేలము 10-4-61 తేది. F. H. 18-4-61.

— పి. జగన్నాథరావు. వాదిఅడ్వకేటు.

మల్లె * మందార

**** బైరవరసు హనుమంతరావు ****

—బొంబాయి.

రాగల సంవత్సరము జరుగనున్న ఎన్నికలకై, అరవైవది సంవత్సరములనుండి స్థాపింపబడియున్న కాంగ్రెసు, ఇటీవలి సంవత్సరములలో స్థాపింపబడి నేడు ఇంకను పటిష్టమువైన పక్షములు, రెండు వర్గములకు కేవలము స్థాపింపబడిన స్వతంత్రపక్షమూ సంతనములు జరుపుచున్నారు. ఎవరెన్ని చెప్పినను, ప్రాసీనమూ మహారాష్ట్ర గుజరాత్ ప్రాంతాలలో కాంగ్రెసు పక్షమునకు మొదటిస్థానమే లభించునని నిష్కర్షగా చెప్పవచ్చును. గాంధి మహాత్ముడు, సర్దార్ వల్లభభాయ్ పటేలు, ఛత్రపతి శివాజీమహారాజ్, మహదేవ్ రనడే, గోపాలకృష్ణగోఖలె, లోకమాన్య బాలగంగాధర్ తిలక్ గార్లవంటివారిని ఈ రెండు ప్రాంతములును నేటికిని స్మరించుచున్నవి. ఈ నాయకులు దేశమంతటను స్మరింపబడుచున్నను వారు వారి ప్రాంతములలో ఎల్లప్పుడు ఆదర్శప్రాయులే! శివాజీ మహారాజ్ ఈ మధ్య కాలములో బొంబాయి నగరవాసులచే కొంతవరకు మఱువబడెను. కాని నేటి ముఖ్యమంత్రి యశ్వంతరావు చవాన్ నాయకత్వమున బొంబాయిరాష్ట్రము రెండుగ విభజింపబడినప్పటినుండి, బొంబాయి నగరమున "అపోలో బందరు" (సముద్ర తీరము)లో శివాజీమహారాజ్ శిలావిగ్రహము ప్రతిష్ఠింపబడినప్పటినుండి ఆ మహాశయుని కీర్తి లక్షలకొలది ప్రజల మనస్సులలో గాఢముగ నాటుకొనినది. బొంబాయిలో ఆ శిలా విగ్రహమును పెట్టుటతో గుజరాత్ ప్రాంతములోని జనపదులకుగూడా ఆ మహాశయుని కీర్తి తెలిసివచ్చినది. ఇందుచేత కొంతవరకును ఈ రెండు ప్రాంతములలోను కుల, సంఘభేదములు క్షీణించునని ఆశేపకులు తలంతురు. రానడే గారిని ఆశేపకులు మితవాది అని మొందటమొందట తలంచినను నేడు, ఆతనిని ఒక పాత కాంగ్రెసు అధ్యక్షుడనియు నమ్ముదురు. గోఖలే గారుకూడా అదేవిధముగ భావింపబడుచుందురు, నేటికిని. ఈ మహాశయులందరి పేర్లు జ్ఞాపకమున్నంతకాలము, నేటి కాంగ్రెసుపక్ష కార్యములలో చిన్న చిన్న లోపములున్నను, కాంగ్రెసు పక్షమునకు లోటుండదు.

గుజరాత్ ప్రాంతమునకు నేటి ముఖ్యమంత్రి డా|| జీవరాజ్ మెహతా. అతడు గొప్ప దేశభక్తుడు. కాని అతడు 70 సం||లు దాటిన వాడగుటచే మరల ఆ స్థానమును కోరునని ప్రజలు అనుకొనుటలేదు. అతడు ఎన్నియో గౌరవములను పొందినాడు. మొరార్జీదేశాయ్ గారు గుజరాత్ లోని సూరత్ జిల్లా నివాసి. అతని మిత్రులుకొందరు అతడు దేశ ప్రధానమంత్రి కావలెనని ఆశింతురు. కాని జవాహర్లాల్ నెహ్రూ గారు తన అభిప్రాయములను అప్పటికి ఎట్లు నిర్ణయించుకొందురో చూడవలసియున్నది. నేటివరకును, ప్రత్యేకముగా గుజరాత్ రాష్ట్రము ఏర్పడినప్పటినుండి దేశాయ్ గారు గుజరాత్ ప్రాంతమునకు ముఖ్యమంత్రిగ నుండిన ఆ ప్రాంతమునకు లాభదాయకముగ నుండునని తలంచునట్లు తెలియుచున్నది. దేశాయ్ గారు పార్లమెంటువ్యవహారములలో రాజకీయ వ్యవహారములలో కొంతవరకు సమర్థులు. గుజరాత్ నందు కీర్తినాయకులు ఇంకనూ సరిగా ఏర్పడలేదు. అందుచేత గుజరాత్ వారు దేశాయ్ గారి అనుభవమును సహజముగనే తన ప్రాంతమున ఉపయోగింప కోరుచుందురు.

మహారాష్ట్రమున చవాన్ గారు నేడు అందరి మనస్సుల నాకర్షించియున్నారు. కాని కాంగ్రెసుపక్షములోనే, రాగల ఎన్నికల అనంతరము మరొకరికి ముఖ్యమంత్రి పదవి లభించుట ఉచితమని తలంతురు. ఆయన మొరార్జీదేశాయ్ గారివలెనే కాంగ్రెసు కార్యాచరణ సంఘములో సభ్యులు. దేశాయ్ గారికన్నా చవాన్ గారు ఎక్కువ ఆకర్షణీయులైనారు. చవాన్ గారు చాల సమర్థులు. అయినను మహారాష్ట్ర ప్రాంతమునందు గుజరాత్ ప్రాంతమునందుండు ఏకాభిప్రాయముండదు. గుజరాత్ ప్రాంతమున కుల సంఘస్పర్ధలు ఎక్కువలేవు. మహారాష్ట్ర ప్రాంతమున అట్టి స్పర్ధలు పోవుటకు కొంతకాలము పట్టును. నేటి పంజాబ్ గవర్నరు శ్రీ యన్. వి. గాడ్గిల్ గారి మిత్రులు కొందరు ఆతనిని మహారాష్ట్ర కాంగ్రెసు నాయకుడుగ రమ్మని కోరుచున్నట్లు తెలియుచున్నది. కాని ఈ మంత్రాంగము ఏవిధముగ తేలునో చూడవలసియున్నది. గాడ్గిల్ గారి కన్నా చవాన్ గారు వయస్సునందు చిన్నవారు. దేశసేవాసక్తి కలవారు.

స్వతంత్రపక్షము యింకనూ బలమును చేకూర్చుకొనవలసియున్నది. కె. బి. వైద్య గారు, యం. ఆర్. మసానీ గారు, మరికొందరు ఆపక్షబలమును అధికముచేయుటకై శ్రమపడుచున్నారు. ఆసంఘ సంస్థాపకులు చక్రవర్తి రాజగోపాలాచారిగారు బొంబాయికి వచ్చిపోవుచున్నారు. మహారాష్ట్రనందును, గుజరాత్ నందునూ ఈపక్షము ఎంతశక్తి కలిగినదీ వివరములు బయటపడలేదు.

రిపబ్లికన్ పార్టీని స్థాపించినవారు డా. బి. ఆర్. అంబేద్కర్ గారి శిష్యులు. వీరికిప్పుడే బలము కలుగుచున్నది. వీరూ కొంతవరకు ఎన్నికలప్రచార మారంభించినారు.

ప్రజాసోషలిస్టు పక్షమునకు గడచిన సంవత్సరములలో ఎంతబలముండినదో అంతకన్నను యింకనూ అధికముగ ఏర్పడలేదు. వారి నాయకులు అశోక మెహతా గారు సంఘనిర్మాణమును కూర్చి ఇంకనూ మహారాష్ట్రమునందు గానీ, గుజరాత్ నందు గానీ తల పెట్టలేదు, పార్లమెంటులో ఆయన పాల్గొనుచుండుటవల్ల.

—

టెండరు నోటీసు

* * * *

మత్తుకూరు కో-ఆపరేటివ్ లాండ్ అండ్ సేల్ సొసైటీకి సంబంధించి మత్తుకూరు గ్రామములో ధాన్యపుకొట్లు కట్టుటకుగాను సీలు టెండర్లు కంట్రాక్టర్లు పంపుకోవలెను. ఎస్టిమేటు మొత్తము రూ. 25,000/- లు డిపాజిటు మొత్తము రూ. 1250/- లు. టెండర్లు 7-4-61 తేదిలోగా పంపుకోవలెను.

వివరములు ఆఫీసులో తెలుసుకోవలెను.

—దువ్వూరు వీరరాఘవరెడ్డి,
ప్రెసిడెంటు.

నవభారత నిర్మాతలు

దేశంకోసం అధికాహారోత్పత్తి

విజేతను కలుసుకోండి!

మహారాష్ట్రలోని ఉత్తర సతారా జిల్లా, మొహాల్ గ్రామానికి చెందిన సంపత్ రావు పాటిల్ "ప్రభుత్వపు వరి పంట పైలట్ పథకం, 1959-60"లో ప్రథమస్థానం పొందాడు. అతడు ఎకరాకు 149 మణుగులు పండించి, బహుమతి నందుకున్నాడు.



సక్రమంగా భూమిని దున్నడం, మంచి విత్తనాలు నాటడం, మంచి ఎరువులను వుపయోగించడం – ఇటువంటి ఆధునిక వ్యవసాయ విధానాలను క్రమబద్ధంగా అనుసరించడం వల్లనే సంపత్ రావు విజయం సాధించగలిగాడు.

సంపత్ రావు వంటి ఉత్సాహవంతులు, కార్యశూరులు అయిన కర్షకులు దేశం కోసం అధికంగా ఆహారం పండిస్తున్నారు. నవభారత నిర్మాణ కృషిలో ఇతోధికంగా సహాయపడుతున్నారు.

ప్రణాళిక ద్వారానే
సంపద, శ్రేయస్సు
ప్రణాళిక కోసం కృషి చేయండి-
ప్రణాళిక కోసం పొదుపు చేయండి

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170 Thipparajuvari Street, Nellore.